# బలగం TV
BALAGAM
నిజమే మా బలం..ప్రజలే మా బలగం
BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com
హైదరాబాద్ బుధవారం, 12 ఆగస్టు-2026 balagamtv100@gmail.com పేజీలు-8


## విషాదాన్ని మిగిల్చిన కొలంబియా భూకంపం



మిగతా 4లో..

## అమ్మవారికి మారుబోనం సమర్పించిన మంత్రి సురేఖ



మిగతా 3లో..

## 3.43 కోట్ల మందికి 'స్మార్ట్' ఆహార భద్రత

- ఆగస్టు 15న సంగారెడ్డి నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఏకకాలంలో కార్యక్రమాలు
- 1.06 కోట్ల కార్డులు.. ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల ఉచిత సన్నబియ్యం
- 2025 జనవరి 26 నుంచి కొత్తగా 16.32 లక్షల ఆహార భద్రత కార్డులు
- ఏర్పాట్లలో ఎక్కడా లోటు ఉండొద్దు:
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మిగతా 3లో..



## రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలి



- 15-30 రోజుల వ్యవధిలో అన్ని జిల్లాల్లో మిల్లులు ప్రారంభించేలా చర్యలు
- జిల్లా మానిటరింగ్ కమిటీలలో రైతులను భాగస్వాములను చేయాలి
- కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ విధానాన్ని సరళీకృతం చేయాలి
- రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమన్వయంతో రైతులకు మేలు కలిగేలా చూడాలి
- పత్తి రైతుల ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్లు
- సీసీఐ అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

3లో..

## సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆటోను ట్యాంకర్ ఢీకొన్న ఘటనలో ఏడుగురు మృతి
- మరో ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం




సంగారెడ్డి,ఆగస్ట్11 : సంగారెడ్డి జిల్లాలో రెండు ఘోర రోడ్డు ప్రమాదాల్లో మొత్తం 9మంది దుర్మరణం చెందారు. ఈ రెండు వేర్వేరు ప్రమాదాలు జిల్లాలో జరగడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. జహీరాబాద్ మండలం సత్వార్ వద్ద ఆటోను ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం పాలవగా.. మరో ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. వీరంతా కర్ణాటకలోని బీదర్ జిల్లా రాజగిరికి చెందిన వ్యవసాయ కూలీలుగా గుర్తించారు. క్షతగాత్రులను జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రం హుమనాబాద్ నుంచి జహీరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.ప్రతిరోజు కూలి పని కోసం జహీరాబాద్ చుట్టు పక్కల ప్రాంతాలకు కూలీలు వస్తూ ఉంటారు. ఆటోలో మొత్తం 14 మంది ఉన్నట్లు సమాచారం. ఆయిల్ ట్యాంకర్ హైదరాబాద్ వైపు నుంచి కర్ణాటకకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాలోని రాజగిరికి చెందినవారిగా గుర్తించారు. సమాచారం అందగానే పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.

మిగతా 3లో..

# నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దు

- చట్టబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం
- యుద్ధ ప్రాతిపదికన దరఖాస్తులను పరిష్కరించాలి
- నెల 14లోగా అన్ని డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలి
- ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో రాజీ లేదు
- సబ్ రిజిస్ట్రార్లకు విచక్షణాధికారాలకు చెక్
- ఆన్‌లైన్‌లో ఉన్న వివరాల మేరకే నిర్ణయాలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్,ఆగస్ట్11 : నిషేధిత ఆస్తుల పిఓబి / 22ఎ జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకో వాల్సిన అవసరం లేదని, చట్టబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. కొత్తగా ఎలాంటి భూములను తమ ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చలేదని, గత ప్రభుత్వం నుంచి కొనసాగుతున్న చట్టపరమైన సాంకేతిక చిక్కులను పరిష్కరించి బాధితులకు ఊరట కలిగిస్తామని స్పష్టం చేశారు. భూముల రెగ్యులరైజ్‌కు సంబంధించి ప్రభుత్వం ఇప్పటివరకు జారీ చేసిన జీవోలు, ఉత్తర్వులు, మెమోలు, భూసేకరణ ప్రొసీడింగ్స్, లే-అవుట్ల అనుమతులు తదితర వివరాలతో కూడిన అన్ని డాక్యుమెంట్లను ఈనెల 14వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. తద్వారా ఫోర్జరీ డాక్యుమెంట్లకు చెక్ పెట్టవచ్చని రిజిస్ట్రేషన్ సమయంలో సబ్ రిజిస్ట్రార్‌లకు స్పష్టత వస్తుందని, ఏది బోగస్ డాక్యుమెంట్, ఏది నిజమైన డాక్యుమెంట్ అనేదానిపై సూపర్ చెక్ చేసుకోవడానికి వీలుకలుగుతుందన్నారు. మరింత పారదర్శకత కోసం పహానీలు కూడా సబ్ రిజిస్ట్రార్‌కు ఆక్సెస్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వచ్చిన దరఖాస్తుల్లో ఏది నిజమో కాదో అన్నది యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు, సూచనలకు అనుగుణంగా ప్రజా కోణంలో ఆలోచించి కలెక్టర్లు నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంలో కలెక్టర్లు మరింత క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలోహైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి కలెక్టర్లు, జిల్లా సబ్‌రిజిస్ట్రార్లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. 22ఎకు సంబంధించి ప్రజావాణితో పాటు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహాశీల్దార్లకు, సబ్ రిజిస్ట్రార్లకు జిల్లాల వారీగా వచ్చిన దరఖాస్తులు ఎన్ని, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో

మిగతా 3లో..

# పార్లమెంటులో అదే ప్రతిష్టంభన

- లోక్‌సభలో విపక్ష ఎంపిల ఆందోళన
- సభను వాయిదా వేసిన స్పీకర్ ఓం బిర్లా
- పార్లమెంట్ ఆవరణలో అధికార, విపక్ష ఎంపిల పరస్పర నినాదాలు

న్యూఢిల్లీ,ఆగస్ట్11 : పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి దశలో అధికార, విపక్షాల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోంది. లోక్‌సభలో మంగళవారం మళ్లీ గందరగోళం చెలరేగింది. చర్చలో పాల్గొనాలని, సభను సజావుగా నడిపేలా సహకరించాలని విపక్ష సభ్యులకు పదేపదే స్పీకర్ ఓం బిర్లా విన్నవించారు. అయితే విపక్ష సభ్యులు పోడియంలోకి దూసుకుని వచ్చి తమ ఆందోళనలను కొనసాగించారు. మరోవైపు

మిగతా 3లో..






## జెనోమ్ వ్యాలీలో 'యామ్జెన్' పరిశోధన కేంద్రం



### మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఎంఓయూ

హైదరాబాద్,ఆగస్ట్11 : గ్లోబల్ దిగ్గజ బయోటెక్నాలజి సంస్థ 'యామ్జెన్' జెనోమ్ వ్యాలీలో అత్యాధునిక పరిశోధన, ఆవిష్కరణల కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ మేరకు మంగళవారం నాడు సచివాలయంలో ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ప్రభుత్వంతో ఎంఓయు చేసుకుంది. అంతకు ముందు శ్రీధర్ బాబుతో భేటీ అయిన యామ్జెన్ ఇండియా ప్రతినిధులు హైదరాబాద్ కేంద్రంగా తమ కార్యకలాపాల విస్తరణపై చర్చించారు. సమావేశానంతరం యామ్జెన్ ఇండియా ఎండీ నవీన్ గుళ్లపల్లి, తెలంగాణా ప్రభుత్వ పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్యలు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. జెనోమ్ వ్యాలీలో ఏర్పాటు చేస్తున్న ఈ పరిశోధన కేంద్రంలో స్థానిక ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వెల్లడించారు. యామ్జెన్ ఇటీవల 3 వేల మంది ఉద్యోగులతో అతి పెద్ద జిసిసి ని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. ఔషధ రంగ దిగ్గజ కంపెనీలు తెలంగాణా పట్ల అపార విశ్వాసం కనబర్చడం తమ ప్రభుత్వానికి దక్కిన గౌవరమని ఆయన అన్నారు. లైఫ్ సైన్సెస్ కంపెనీలకు రాష్ట్రం ఒక ముఖ్యమైన వేదికగా మారడం పట్ల శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేసారు. ఉద్యోగ అవకాశాల్లో ఇక్కడి యువతకు ప్రాధాన్యతనిచ్చి నియామకాలు జరపాలని యామ్జెన్ యాజమాన్యానికి ఆయన సూచించారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, జీనోమ్ వ్యాలీ వంటి అభివృద్ధి చెందిన ఎకోసిస్టమ్ కారణంగా తెలంగాణ ప్రపంచ లైఫ్ సైన్సెస్ సంస్థలకు కీలక గమ్యస్థానంగా ఎదుగుతోందని ఆయన అన్నారు. దాదాపు 100 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న యామ్జెన్ క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, ఎముకల ఆరోగ్యం, ఇన్‌ఫ్లమేషన్, శ్వాసకోశ వ్యాధులు, అరుదైన వ్యాధులు తదితర తీవ్రమైన అనారోగ్య సమస్యలకు

మిగతా 3లో..

## నిర్ణీత గడువులోగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తి



- నిర్లక్ష్యాన్ని,పనుల్లో అలసత్వాన్ని అస్సలు సహించేది లేదు
- ప్రజలకు మాట ఇచ్చాం...మాట ప్రకారం చేసి తీరాల్సిందే
- ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేద్దాం
- మ్యాన్ పవర్ పెంచి..మూడు షిఫ్టుల్లో పనులు చేయాలి
- రాత్రి వేళల్లో 11 నుండి ఉదయం 6గంటల వరకు నిరంతరాయంగా పనులు
- కారిడార్ కింద బిటి రోడ్డు పనులు ఈ నెలాఖరుకు పూర్తి చేయాల్సిందే
- ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ సమీక్షలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

3లో..

# నీట్‌ను రద్దు చేయండి

- తమిళనాడు అసెంబ్లీ తీర్మానం




చెన్నై,ఆగస్ట్11 : వైద్య కోర్సుల్లో ప్రవేశాలు పొందడానికి జాతీయ స్థాయిలో నిర్వహించే నీట్ ప్రవేశ పరీక్షను తొలినుంచీ తమిళ నాడు వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలో సీఎం విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో నీట్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టిం ది. ఆరోగ్యశాఖ మంత్రి కె.అరుణ్ రాజ్ మంగళవారం ఈ తీర్మానాన్ని తీసుకువచ్చారు. దీనికి ప్రధాన విపక్షాలైన డీఎంకే, ఏఐఏడీఎంకే మద్ద తు తెలిపాయి. టీవీకేకు మిత్ర పక్షాల నుంచి ఎలాగూ మద్దతు ఉంది. ఒక్క భాజపా మాత్రం సభ నుంచి వాకౌట్ చేసింది. తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సందర్భంగా ఆరోగ్య మంత్రి అరుణ్‌రాజ్ మాట్లా డారు. కేంద్ర ప్రభుత్వం నీట్‌ను రద్దు చేయాలి. ఈ ప్రవేశ పరీక్షవల్ల విద్యార్థుల దృష్టి కోచింగ్ సెంటర్ల వైపు మళ్లింది. ఫీజులు భారీగా వసూలు చేసే కోచింగ్ సెంటర్లు పెరిగి పోయాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని, సామాజికంగా- ఆర్థికంగా వెనకబడిన విద్యార్థుల అవకాశాలు తీవ్రంగా దెబ్బతింటు న్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. సామాజిక న్యాయం, సమానత్వం, రాష్ట్రాల హక్కులకు

# రేవంత్ షెల్ కంపెనీల బాగోతం

- త్వరలోనే బండారం బయటపెడతాం
- సిఎం సోదరులంతా పెద్దపెద్ద కంపెనీ ఓనర్లు: కెటిఆర్




హైదరాబాద్, ఆగస్టు 11: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరులంతా పెద్ద పెద్ద కంపెనీలకు యజమానుల వుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యని ర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించా రు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒక్క ఉద్యోగి కూడా లేకుండా కొత్తకొత్త కంపెనీలు ఏర్పాటుచేస్తున్నారని విమర్శించారు. సీఎం సోదరులు చిన్నచిన్న ఇంటి అడ్రస్ లతో పెద్దపెద్ద కంపెనీలు రిజిస్ట్రేషన్ చేయించారు. అలాంటి

మిగతా 3లో..

# రిటైర్డ్ ఆర్మీ జవాన్ మృతి కేసు

## యాక్సిడెంట్ చేసిన నలుగురి అరెస్ట్



హైదరాబాద్,ఆగస్ట్11 : హైదర్ షాకోట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ మృతి కేసులో నలుగురిని అరెస్ట్ చేశామని నార్సింగి ఇన్‌స్పెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి వెల్లడించారు. ఈ ప్రమాదానికి కారణమైన కారు ఓనర్ శంషాబాద్‌కు చెందిన క్రాంతి గౌడ్‌గా గుర్తించినట్లు తెలిపారు. మంగళవారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడుతూ.. హైదర్ షా కోటలోని తన అత్తగారింటికి బోనాల పండుగ సందర్భంగా అతడు వచ్చారని చెప్పారు. తన బావమరిది వికాస్ గౌడ్‌తో కలిసి పార్టీ చేసుకున్నారని అన్నారు. అనంతరం తెల్లవారుజామున టిఫిన్ చేద్దామని లంగర్ హౌస్ వైపు వారంతా కారులో అతి వేగంగా బయలుదేరారని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే రిటైర్డ్ ఆర్మీ జవాన్ రవీందర్‌తోపాటు బైక్‌ను కారుతో ఢీకొట్టారని తెలిపారు. అయితే రవీందర్ అక్కడికక్కడే మరణించగా.. బైక్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని చెప్పారు. ఈ కేసులో పట్టుబడిన నలుగురికి బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేశామన్నారు. వీరంతా మద్యం సేవించినట్లు నిర్ధారణ అయిందన్నారు. అలాగే వీరికి డ్రగ్స్ పరీక్షలు కూడా నిర్వహించగా.. నెగిటివ్ వచ్చిందని పేర్కొన్నారు. ఈ ప్రమాదానికి కారణమైన వీరిపై 204 పార్ట్ 4 ఐపీసీతోపాటు మోటార్ వెహికల్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి అమాయకుల ప్రాణాలు తీయొద్దని ప్రజలకు నార్సింగ్ ఇన్‌స్పెక్టర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం తెల్లవారుజామున హైదర్ షాకోట్ ఎస్ఎంపీ స్కూల్ సమీపంలో మహేంద్ర ఎస్‌యూవీ 350 కారు బీభత్సం సృష్టించింది. రోడ్డు పక్కన వెళ్తున్న పాదచారులపైకి కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి రవీందర్ గాలిలోకి ఎగిరిపడి అక్కడికక్కడే మరణించారు. అనంతరం బైక్ మీదకు కారు వెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఆ తర్వాత కారులో వారంతా పరారీ అవుదామనుకున్నారు. కానీ కారు ముందుకు కదల్లేదు. దీంతో కారు వదిలి వారంతా అక్కడి నుంచి పరారయ్యారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరున్నారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. రవీంద్ర మృతదేహన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలోని సీసీ టీవీ కెమెరాలను జల్లెడ పట్టిన పోలీసులు.. నిందితులను అరెస్ట్ చేశారు. కారు రాంగ్ రూట్‌లో రావడంతోపాటు వారంతా మద్యం తాగి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

# జనగణమన తరహాలో వందేమాతరం

## చట్టపరమైన రక్షణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ,ఆగస్ట్11 : భారత జాతీయ గీతం 'జన గణ మన' తరహాలోనే 'వందేమాతరం'కు కూడా ఇకపై చట్టపరమైన రక్షణ లభించనుంది. 'ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ హానర్ బిల్లు'కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. 1971 నాటి బిల్లులోని సెక్షన్ 3ను సవరించడం ద్వారా 'వందేమాతరం'ను కూడా చట్టం పరిధిలోకి తీసుకొచ్చారు. జాతీయ గీతాన్ని అడ్డుకోవడం లేదా దాని గౌరవాన్ని భంగపరిచేలా వ్యవహరించడంపై చట్టపరమైన చర్యలకు అవకాశం ఉంటుంది. అయితే అదే స్థాయిలో వందేమాతరానికి ఇప్పటివరకు ప్రత్యేక రక్షణ లేదు. తాజా సవరణ వందేమాతరానికి కూడా చట్ట పరమైన రక్షణ కల్పించింది. ÷రిత్త చట్టం ప్రకారం 'వందేమాతరం' గానం జరుగుతున్న సమయంలో ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం లేదా ఆ గానం చేస్తున్న సమూహానికి అంతరాయం కలిగించడం శిక్షార్హమైన నేరం. దీనికి మూడేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉంటుంది. వందేమాతరానికి చట్టపరమైన రక్షణ కల్పించే సవరణ బిల్లును పార్లమెంట్ గత నెలలో ఆమోదించింది. అనంతరం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. రాష్ట్రపతి ముర్ము సంతకం చేయడంతో బిల్లు ఇప్పుడు అధికారిక చట్టంగా అమల్లోకి వచ్చింది.

# రాహుల్ ఫోటోపై దుమారం

## గిరిరాజ్ పోస్ట్‌పై సర్వత్రా చర్చ




న్యూఢిల్లీ,ఆగస్ట్11 : కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సంబంధించిన ఓ ఫొటో ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఓ మహిళ, చిన్నారితో కలిసి పడవలో ఉన్న రాహుల్ గాంధీ ఫొటోను కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'ఈ ఫొటో ఎక్కడ తీశారు? ఎప్పుడు తీశారు? రాహుల్‌తో ఉన్న మహిళ, చిన్నారి ఎవరు?' అంటూ ఆయన ప్రశ్నలు సంధించారు. రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలపై బీజేపీ గతంలోనూ విమర్శలు చేసింది. జూన్ 22 నుంచి జులై 13 వరకు రాహుల్ చేపట్టిన విదేశీ పర్యటనపైనా బీజేపీ పలు ప్రశ్నలు లేవనెత్తింది. అయితే తాజాగా గిరిరాజ్ సింగ్ పంచుకున్న ఈ ఫొటో అదే పర్యటనకు సంబంధించినదా అనే విషయం స్పష్టంగా తెలియలేదు. కాగా, వైరల్ అవుతున్న ఈ ఫొటోపై రాజకీయ చర్చ మొదలైన తర్వాత కాంగ్రెస్ వివరణ ఇచ్చింది. రాహుల్ గాంధీతో ఫొటోలో కనిపిస్తున్న మహిళ, బాలుడు రాహుల్ గాంధీ స్నేహితుడి భార్య, కుమారుడని కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనటే తెలిపారు. కుటుంబంతో కలిసి విహారయాత్రకు వెళ్లిన సమయంలో ఈ ఫొటో తీసినట్లు పేర్కొన్నారు. రాహుల్ గాంధీ స్నేహితుడు మాత్రం ఆ ఫొటోలో లేరని స్పష్టం చేశారు. ఇక, ఈ ఫొటో అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలోని లేక్ రే రాబర్ట్స్ వద్ద తీసినదని ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సోషల్ మీడియా బాధ్యతలు నిర్వహిస్తున్న అవి దండియా తెలిపారు.

# అమిత్ షా లోక్‌సభకు రాలేదు




## పిరికి వాడంటూ జైరామ్ రమేశ్ పోస్ట్

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : విద్యార్థుల నిరసనలు, పోలీసు చర్యపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా వివరణ ఇవ్వాలంటూ ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం సైతం లోక్‌సభకు అమిత్ షా రాలేదంటూ కాంగ్రెస్ విమర్శలు ఎక్కుపెట్టింది. గద్దించేవారే పిరికివారని ఆయన మరోసారి నిరూపించినట్లు పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. వాస్తవాలను పక్కనపెట్టేందుకు ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. అయినప్పటికీ.. కేంద్ర హోం మంత్రి ఈ రోజు కూడా లోక్‌సభకు హాజరు కాలేదు. 17 రోజులుగా లోక్‌సభ, రాజ్యసభలకు ఆయన గైర్హాజరు కావడం అనూహ్యం. ఆయన క్షేమంగానే ఉన్నారా? 1, 2 మధ్య అంతా సవ్యంగానే ఉందా?' అంటూ పరోక్షంగా ప్రధాని మోదీ, అమిత్ షాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. విద్యార్థుల నిరసనలు, పోలీసు చర్యపై లోక్‌సభలో చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఇప్పటికే ప్రకటించారు. ఆ చర్చకు అమిత్ షా సమాధానమిస్తారని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా.. ఇప్పటివరకు లోక్‌సభ 17 రోజులపాటు జరగ్గా 11 బిల్లులను ఆమోదించింది. వాటిలో రెండింటిపైనే చర్చ జరిగింది. ప్రతిపక్షాల ఆందోళనల మధ్య మిగతా బిల్లులన్నీ చర్చ లేకుండానే ఆమోదం పొందాయి.

# 3.43 కోట్ల మందికి 'స్మార్ట్' ఆహార భద్రత

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 11: తెలంగాణలో ఆహార భద్రతకు ఇక 'స్మార్ట్' రూపం రానుంది. రాష్ట్రవ్యాప్తంగా 3.43 కోట్ల మంది లబ్ధిదారులకు సంబంధించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి స్వాతంత్య్ర దినోత్సవమైన ఆగస్టు 15న ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. సంగారెడ్డిలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఈ పక్రియను లాంఛనంగా ప్రారంభించనుండగా, అదే రోజు రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఏర్పాట్లపై మంగళవారం పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ రోహిత్ సింగ్ తదితర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తోనూ మాట్లాడి ముఖ్యమంత్రి పర్యటన, బహిరంగ సభ ఏర్పాట్లపై దిశానిర్దేశర చేశారు. ÷ూష్ట్రంలో ప్రస్తుతం 1,06,28,092 ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43 కోట్ల మంది లబ్ధిదారులు ఆహార భద్రత పరిధిలో ఉన్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రతి అర్హుడైన లబ్ధిదారుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ప్రవేశంతో ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సామర్థ్యం, లబ్ధిదారుల సౌలభ్యం మరింత పెరుగుతాయని చెప్పారు. 2025 జనవరి 26 నుంచి ఇప్పటి వరకు 16,32,810 కొత్త ఆహార భద్రత కార్డులను జారీ చేసి, వాటి ద్వారా 61,08,544 మంది లబ్ధిదారులకు ఆహార భద్రత కల్పించినట్లు మంత్రి వెల్లడించారు. ఆగస్టు 2026 నాటికి రాష్ట్రంలో మొత్తం ఆహార భద్రత కార్డుల సంఖ్య 1.06 కోట్లకు చేరిందన్నారు. తెలంగాణలో ఆహార భద్రత కార్యక్రమం ఏ స్థాయిలో కొనసాగుతోందో ఇందుకు ప్రభుత్వం చేస్తున్న వ్యయమే నిదర్శనమన్నారు. రేషన్ బియ్యం కోసం ఏటా సుమారు రూ.14 వేల కోట్లు, రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు మరో రూ.20 వేల కోట్ల వరకు ప్రభుత్వం వెచ్చిస్తోందని తెలిపారు. సంగారెడ్డి కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల తరలింపు, సీటింగ్, భద్రత, కార్డుల పంపిణీతో పాటు ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని ముందుగానే పకడ్బందీగా ప్రణాళిక చేయాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిన మినిట్-టు-మినిట్ షెడ్యూల్ సిద్ధం చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. మాజంలోని వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం వహించే వాస్తవ లబ్ధిదారులను గుర్తించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులు అందించాలని చెప్పారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా కార్డుల పంపిణీలో లబ్ధిదారుల గుర్తింపును ధ్రువీకరించి, పూర్తి పారదర్శకతతో కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిగిలిన జిల్లాల్లో నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి కలెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు పంపాలని, అవసరమైన వ్యయంపై ముందుగానే స్పష్టత ఇవ్వాలని పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు. తెలంగాణలో 1.06 కోట్ల ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43 కోట్ల మంది ప్రజలకు ఆహార భద్రత కల్పిస్తున్నాం. ప్రతి అర్హుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. ఇంత భారీ సంక్షేమ కార్యక్రమాన్ని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా లబ్ధిదారుడి చెంతకు తీసుకెళ్లడమే స్మార్ట్ రేషన్ కార్డుల లక్ష్యం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆహార భద్రత కార్యక్రమం విస్తృతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 1.06 కోట్ల కార్డులు? 3.43 కోట్ల లబ్ధిదారులు? ఉచిత సన్నబియ్యం వంటి కీలక అంశాలతో ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాతో పాటు షార్ట్ వీడియోలు, రీల్స్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి, సంగారెడ్డి రాష్ట్రస్థాయి కార్యక్రమంతో పాటు 33 జిల్లాల్లో జరిగే పంపిణీ కార్యక్రమాలను క్రమశిక్షణతో, పారదర్శకంగా, నిర్వహించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# అమ్మవారికి మారుబోనం సమర్పించిన మంత్రి సురేఖ

- ఉజ్జయిని మహాకాళిని దర్శించుకుని ప్రత్యేక పూజలు



హైదరాబాద్, ఆగస్టు 11: ఆషాడ బోనాల ఉత్సవాల్లో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మంగళవారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి మారు బోనం సమర్పించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, అసిస్టెంట్ కమిషనర్ మనోహర్ రెడ్డి, అర్చకులు మంత్రికి డప్పు చప్పుళ్ళ, శివసత్తుల పూనకాల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి సురేఖ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మారు బోనం సమర్పణ కార్యక్రమంలో మంత్రి సురేఖ పాల్గొన్నారు. ఆలయ ప్రధానార్చకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సురేఖ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి మారు బోనం సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. బోనమెత్తిన మహిళలకు ఈ సందర్భంగా మంత్రి సురేఖ చీరె, సారె అందజేశారు. సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి మారుబోనం కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అమ్మవారికి సమర్పించిన బియ్యంతో మారు బోనం చేయడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో విశిష్టమైన ఆచారమని మంత్రి సురేఖ అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాడ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. ఈ ఏడాది ఆషాడ బోనాల ఉత్సవాలను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ ఏర్పాట్లకు తోడు ప్రజల సహకారంతో ఈ ఏడాది బోనాలు వైభవోపేతంగా జరుగుతున్నాయన్నారు.

# పత్తి కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలి



## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, ఆగస్టు 11: రాష్ట్రంలో రానున్న 2026-27 పత్తి సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోళ్లు సజావుగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. పత్తి కొనుగోలు ఏర్పాట్లపై సీసీఐ అధికారులతో హైద్రాబాద్ లో మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కష్టపడి పంట పండించిన రైతులకు మార్కెటింగ్‌లో ఎక్కడా ఇబ్బంది కలగకూడదని, ఒకరిద్దరి కారణంగా మొత్తం వ్యవస్థలకు చెడ్డపేరు రాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. 'మనం బతకాలంటే రైతు బతకాలి' అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని పనిచేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు వెళ్లి పత్తి రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పంట కోతకు దాదాపు రెండు నెలల ముందుగానే పత్తి కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రకృతిపై ఆధారపడి పత్తి సాగు చేసే రైతులలో సన్న చిన్నకారు రైతులే అధికంగా ఉన్నందున, వారి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు పక్రియను ముందుగానే పకడ్బందీగా సిద్ధం చేయాలని ఆదేశించారు. పత్తి కొనుగోలు పక్రియలో మధ్యవర్తుల జోక్యానికి ఎలాంటి అవకాశం ఇవ్వకూడదని మంత్రి స్పష్టం చేశారు. రైతుల నుంచి నేరుగా, పారదర్శకంగా పత్తి కొనుగోలు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. గత సీజన్లలో పత్తి కొనుగోళ్లపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం గుర్తించిన అంశాలను పూర్తిగా పరిగణనలోకి తీసుకుని, ఈ సీజన్‌లో అటువంటి లోపాలు, అవకతవకలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2026-27 సీజన్‌లో రాష్ట్రంలో సుమారు 46.33 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతుందని, సుమారు 25.85 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి అయ్యే అవకాశం ఉన్నట్టు అంచనా వేసినట్టు మంత్రి తెలిపారు. ఈ సీజన్‌కు కేంద్ర ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.8,667 కనీస మద్దతు ధర ప్రకటించిందని, గత ఏడాదితో పోలిస్తే రూ.557 పెరిగిందని చెప్పారు. ప్రతి అర్హత కలిగిన రైతుకు ప్రయోజనం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, రైతులు మద్దతు ధర కంటే తక్కువ ధరకు పత్తిని విక్రయించే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని ఆదేశించారు. రాష్ట్రంలోని 356 జిన్నింగ్ మిల్లులను నోట్గి÷ చేసి పత్తి కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని కేటగిరీల మిల్లులను అవసరానికి అనుగుణంగా ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత సీజన్‌లో 122 కొనుగోలు కేంద్రాలు ఉండగా, ఈ సీజన్‌లో వాటి సంఖ్యను 131 కేంద్రాలకు పెంచినట్లు మంత్రి తెలిపారు. అన్ని కేంద్రాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మార్కెట్ కు పత్తి రాక అధికంగా ఉండే ప్రాంతాల్లో అవసరమైన మేరకు అదనపు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక ప్రాంతంలో జిన్నింగ్ మిల్లు అందుబాటులో లేకపోతే, సంబంధిత గ్రామాలు, మండలాలను సమీపంలోని నోటిఫైడ్ మిల్లుకు అనుసంధానం చేసి రైతులకు ఎక్కువ దూరం ప్రయాణించకుండా చూడాలన్నారు. ప్రతి జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీలు సమర్థవంతంగా పనిచే యాలని మంత్రి ఆదేశించారు. ఈ కమిటీల్లో రైతుల ప్రతినిధులను కూడా చేర్చుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డులు, జిన్నింగ్ మిల్లుల వద్ద పత్తి రాకను క్రమబద్ధీకరించాలని, అవసరమైతే సాయంత్రం 6 గంటల తర్వాత కూడా కొనుగోలు సమయాన్ని స్థానిక కమిటీలు పరిస్థితులకు అనుగుణంగా పొడిగించాలని చెప్పారు. జిల్లాస్థాయి అధికా రులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను స్వయంగా పర్యవేక్షించి రైతులకు ఎదురవుతున్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. పాస్ కిసాన్ యాప్ లో స్లాట్స్ ఓపెన్ చేసే ముందు సంబంధిత జిల్లా కలెక్టర్, జిల్లా మార్కెటింగ్ అధికారులకు సమాచారం అందించి రైతులకు విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రి సూచించారు. స్లాట్ బుకింగ్ విధానాన్ని మరింత సరలీకృతం చేసి, ఒక రైతు లేదా మొబైల్ నంబర్‌కు అవసరమైన విధంగా మల్టిపుట్‌బార్‌కోడ్ సౌకర్యం కల్పించాలని అన్నారు.

# గల్లంతైన 65 లక్షల ఓట్లలో నాది కూడా ఉంది

- నటుడు ప్రకాశ్ రాజ్ సెల్ఫీ వీడియో



బెంగళూరు,ఆగస్ట్11 : బెంగళూర్‌లో గల్లంతైన 65 లక్షల ఓట్లలో తనది కూడా ఉందని నటుడు ప్రకాశ్ రాజ్ తెలిపారు. ఈ విష యంపై సోషల్ మీడియాలో ఓ సెల్ఫీ వీడియోను పంచుకున్నారు. ప్రత్యేక సమగ్ర సవరణపై మాట్లాడారు. సర్' తర్వాత బెంగళూరు నియో జక వర్గంలో తొలగించిన 65 లక్షల ఓట్లలో నాది కూడా ఉంది. ఇది చాలా హాస్యాస్పదంగా అనిపిస్తోంది. నేను ఈనియోజక వర్గంలోనే పుట్టాను. ఇక్కడే నివసించాను. చదువంతా ఇక్కడే పూర్తయింది. నటన నేర్చుకుంది కూడా ఇక్కడే. అన్నిటికంటే ముఖ్యంగా.. నేను ఈ నియోజకవర్గం నుంచి ఎంపీ అభ్యర్థిగా కూడా పోటీ చేశాను. అయినా నా ఓటును తొలగించారని ఆ వీడియోలో చెప్పారు. మళ్లీ ఓటర్ కార్డు పొందడానికి ఏ డాక్యుమెంట్లు అడుగు తారో అని వ్యంగ్యంగా అన్నారు. తాను అన్నిటికీ సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 'మీకు ఓటు వేయని వారిని తొలగించే అధికారం మీకు ఉండొచ్చు. కానీ మిమ్మల్ని అధికారం నుంచి దింపకుండా మమ్మల్ని ఆపగలరా?' అని గేమ్ ఆన్ అంటూ ప్రశ్నించారు. ఇక ప్రకాశ్ రాజ్‌కు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణతో సహా నాలుగు రాష్ట్రాల్లో ఓటరు కార్డులు ఉన్నాయనే ఆరోపణలపై ఇటీవల బెంగళూరులో కేసు నమోదైంది. నోటీసులకు స్పందించకపోవడంతో ఆయనపై నాన్-బెయిలబుల్ వారెంట్ కూడా జారీ చేశారు. ఈ కేసులో జులైలో బెంగళూరు కోర్టు ముందు ప్రకాశ్ రాజ్ హాజరుకాగా.. వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.

# ప్రభుత్వ కార్యక్రమాలలో తొలుత తమిళత్తాయ్ గీతాలాపన

- సిఎం విజయ్ కు ఎంపి కమలహాసన్ అభినందన



చెన్నై,ఆగస్ట్11 : తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్‌పై ప్రముఖ నటుడు, రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్ ప్రశంసలు కురిపించారు. ప్రభుత్వ కార్యక్రమాలలో తమిళత్తాయ్ గీతాన్ని మొదటగా ఆలపించాలనే తీర్మానాన్ని శాసనసభ ఆమోదించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు కమల్ హాసన్ తన ఎక్స్ ఖాతాలో మంగళవారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'ప్రభుత్వ కార్యక్రమాలలో తమిళత్తాయ్ గీతాన్ని మొదటగా ఆలపించాలనే తీర్మానాన్ని శాసనసభలో ఆమోదించడం సంతోషకరం. ఇది కచ్చితంగా స్వాగతించదగినది. రాష్ట్ర హక్కులను వదులుకోని ఈ విధానం ఇలాగే కొనసాగాలి' అని రాసుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో జాతీయ గేయమైన 'వందేమాతరం'ను మొదటగా ఆలపించాలని, ఆ తర్వాతే ఇతర గీతాలను ఆలపించాలని కేంద్ర హోంశాఖ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాలకు అంతర్గత మార్గదర్శకాలను, సూచనలను జారీ చేసింది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీలో ఈ ప్రత్యేక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. 'తమిళం కేవలం ఒక భాష మాత్రమే కాదు, అది మన ప్రాణం, భావోద్వేగం' అని ఆయన పేర్కొన్నారు. సీఎం విజయ్ ప్రవేశపెట్టిన ఈ ప్రత్యేక తీర్మానానికి అసెంబ్లీలోని ప్రధాన ప్రతిపక్షాలైన డీఎంకే, ఏఐఏడీఎంకేతో పాటు అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపాయి

# థాయిలాండ్ విద్యార్థులకు ఏపి సర్కార్ అండ

అమరావతి,ఆగస్ట్11 : థాయ్‌లాండ్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులతో ఏపీ భవన్ అధికారులు మాట్లాడారు. నారా లోకేశ్ ఆదేశాల మేరకు విద్యార్థుల పరిస్థితిపై అధికారులుఆరాతీశారు. ప్రస్తుతం విద్యార్థులు ఎదు ర్కొంటున్న సమస్యలు, వారికి అవసరమైన సహాయంపై వివరాలు సేకరించారు. విద్యార్థుల పరిస్థితికి సంబంధించిన పూర్తి సమాచా రాన్ని థాయ్‌లాండ్ లోని భారత రాయబారికి పంపించారు. థాయ్ లాండ్‌లో స్థానిక కరెన్సీ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు ఏపీ భవన్ అధికారులు తెలిపారు. విద్యార్థులకు సహా యం అందేలా తక్ ఇమ్మిగ్రేషన్ అధికారులకు సూచనలు ఇవ్వాలని భారత రాయబారిని అధికారులు కోరారు. అలాగే విద్యార్థులను సుం క్షితంగా స్వదేశానికి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకో వాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని, దేశానికి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీ భవన్ అధికారులు వెల్లడించారు.

## (మొదటిపేజీ తరువాయి)

## నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దు

కూలంకషంగా చర్చించారు. సమస్య వచ్చినపుడు పరిష్కరించేదానికన్నా సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. పిఓబి దరఖాస్తులకు సంబంధించి కేస్‌బై కేస్ ప్రతి రోజూ సమీక్షించాలి. 22ఎ పేరిట ఉద్దేశపూర్వకంగా పేదోడికి అర్హులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తే ఊరుకునేదిలేదు. సబ్ రిజిస్ట్రార్లకు విచక్షణాధికారాలు ఉండకూడదని అదనపు అధికారాలు వద్దని ఈ విషయంపై గతంలోనే చాలా స్పష్టత ఇచ్చాను. ఆన్‌లైన్‌లో ఏది ఉంటే దానికి ఆమోదం తెలిపేవరకే వారి అధికారాలను పరిమితం చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను. ప్రభుత్వ ఆస్తులను కాపాడే విషయంలో ఏమాత్రం రాజీపడే ప్రసక్తేలేదు. ఏ చిన్న తప్పుచేసినా క్షమించేదిలేదు, కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే జిల్లా సబ్ రిజిస్ట్రార్‌లు కలెక్టర్ దృష్టికిగాని ఐజీ దృష్టికి గాని తీసుకురావాలి. పిఓబీ జాబితాలో ఉన్న ఆస్తుల రిజిస్ట్రేషన్‌లను గుడ్డిగా తిరస్కరించకుండా మూడు రోజుల సమయం తీసుకొని ఎందుకు తిరస్కరించవలసి వస్తుందన్న వివరాలను తెలియజేయాలి. పిఓబీకి సంబంధించి వచ్చిన ప్రతి దరఖాస్తును ఇకనుండి తహశీల్దార్‌కు పంపకుండా నేరుగా కలెక్టర్‌కే పంపించాలి. కలెక్టర్ నుండి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ నుండి కలెక్టర్ మధ్యనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలి, గతంలో నాన్ అగ్రికల్చర్, అగ్రికల్చర్, పీఓబీ జాబితాలు వేర్వేరుగా ఉండేవి. వీటిని సమీకృతం చేయడం వలన సబ్ రిజిస్ట్రార్ పరిశీలనలో కొన్ని ఆస్తులు, నిషేధిత జాబితాలో ఉన్నట్లు కనిపిస్తున్నందున మొత్తం రిజిస్ట్రేషన్ ఆపుతున్నారని ఫిర్యాదుల వస్తున్నాయి. తాజాగా అప్‌లోడ్ చేస్తున్న సమాచారంతో సరిపోల్చుకొని నిర్ణయాలు తీసుకోవాలన్నారు. నాలుగు జిల్లాల పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ లతో సమావేశం నిర్వహించి ఉన్నత స్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వారికి తెలియజేసి తక్షణం అమలుచేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖ ఐ.జి. ని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ సెక్రెటరీ డి.ఎస్. లోకేశ్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంత్, ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్ లు పాల్గొన్నారు.

## పార్లమెంటులో అదే ప్రతిష్టంభన

లోక్‌సభలో చర్చలు జరుగుతుండగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష సభ్యులు ప్లకార్డులు ప్రదర్శించడంతో స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్థవంతమైన చర్చలు జరపాలని హితవు పలికారు. దీంతో స్పీకర్ తొలుత సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. ప్రతిపక్షాల నినాదాల మధ్య సభ నేటికి వాయిదా పడింది. మంగళవారం పార్లమెంట్ ద్వారం వద్ద విపక్ష ఎంపీలు నిరసనలు చేపట్టారు. ఢిల్లీలో విద్యార్థుల నిరసనలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభకు వచ్చి సమాధానం చెప్పాలంటూ విపక్ష ఎంపీలు నినాదాలు చేశారు. విద్యార్థుల ఆందోళనపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోమవారం హామీ ఇచ్చారు. విద్యార్థుల ఆందోళనపై జరిగే చర్చకు హోం మంత్రి అమిత్ షా సమాధానమిస్తారని, అయితే ప్రతిపక్షాలు ప్రభుత్వ సమాధానాన్ని శాంతియుతంగా వినవలసి ఉంటుందని రిజిజు అన్నారు. కాగా, జార్ఖండ్‌లో ఉద్యోగార్థులపై పోలీసుల చర్య, అయోధ్య రామమందిర విరాళాల అపహరణకు నిరసనగా అధికార, విపక్ష ఎంపీలు నిరసనలు చేపట్టారు. పార్లమెంట్ ప్రధాన ద్వారం వద్ద ఎన్డీయే, విపక్ష ఎంపీలు పోటాపోటీగా నినాదాలు చేశారు. జార్ఖండ్‌లో విద్యార్థుల నిరసనలపై చర్చ నుంచి కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పారిపోతున్నారని ఎన్డీయే ఎంపీలు ఆరోపించారు . ఢిల్లీలో జులై 20న జరిగిన నిరసనలపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా జవాబుదారీతనం వహించాలని విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. కాగా, విపక్షాల ఆందోళనల నేపథ్యంలో సభను బుధవారానికి వాయిదా వేశారు. అధికార, విపక్షాల నిరసనలతో పార్లమెంట్ ప్రాంగణంలో కొంతసేపు గందరగోళం నెలకొంది. ఇరువర్గాల పోటాపోటీ నిరసనలతో పార్లమెంట్ ఆవరణలో గందరగోళం నెలకొంది. వర్షాకాల సమావేశాలు మొదలైనప్పటి నుంచి పార్లమెంట్‌లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. సమావేశాలు తుదిదశకు చేరుకుంటుండటంతో.. అధికార విపక్షాల మధ్య రాజకీయ పంతం మరింత పెరిగింది. జంతర్‌మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనలు, పోలీసు చర్యపై విపక్షాలు కోరినట్లుగా... హోంమంత్రి అమిత్‌షా సభలో సమాధానం ఇవ్వటానికి సిద్ధమని కేంద్రం సోమవారం ప్రకటించగా... ఊరికే ప్రసంగాలు కాదు... మేం అడిగిన ప్రశ్నలకే సమాధానం ఇవ్వాలంటూ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ మెలిక పెట్టారు.

## నీట్‌ను రద్దు చేయండి

ఈ పరీక్ష వ్యతి రేకం అనే విషయాన్ని తమిళనా డులోని ప్రతి ప్రభుత్వం వాదిస్తోన్న విషయాన్ని గుర్తుచేశారు. 12వ తరగతి మార్కుల ఆధారంగా వైద్య కోర్సుల్లో ప్రవేశం ఉండాలని విజయ్ ప్రభుత్వం ప్రతిపాదించింది. గతంలో డీఎంకే ఇదే ప్రతిపాదన చేసిన సం గతి తెలిసిందే. నీట్ పేపర్ లీక్ అం శాన్ని కూడా తమిళనాడు ప్రభుత్వం తీర్మానంలో ప్రస్తావించింది. విద్యార్థుల ఆత్మహత్యలకు ఈ పరీక్ష ఒత్తిడి కారణమని పేర్కొంది. నీట్ రద్దుతోనే వాటికి ముగింపు వస్తుందని అభిప్రాయపడింది.

## రేవంత్ షెల్ కంపెనీల బాగోతం

ఊరుపేరు లేని కంపెనీలకు ప్రభుత్వం రూ.200 కోట్ల విలువైన 5 ఎకరాల భూమి కేటాయిం చింది. అనుముల కొండల్‌రెడ్డి టెసరాక్ కంపెనీ ఛైర్మన్ అని లింక్‌డిన్ ప్రొఫైల్ లో పెట్టుకున్నారు. సీఎం మరో సోదరుడు జగదీశ్‌రెడ్డి కాంట్రాక్టులు చేసుకుంటున్నారు. సీఎం బామ్మర్ది సృజన్‌రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్టు ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ షెల్ కంపెనీల బాగోతాన్ని బయ టపెడతామని హెచ్చరించారు. మంగళవారంతెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. అనుముల

## సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

సంగారెడ్డి జిల్లాలోనే జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. కోహీర్ మండలం వెంకటాపూర్ కూడలి సమీపంలో 65వ నంబరు జాతీయ రహదారిపై ఓ కారు రోడ్డు డివైడర్ పైనుంచి అవతల వైపు ఎగిరి పడింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. నాలుగు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

## జెనోమ్ వ్యాలీలో 'యామ్జెన్' పరిశోధన కేంద్రం

వినూత్న చికిత్సలను అభివృద్ధి చేస్తోంది. ఎంఓయు కార్యక్రమంలో పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, తెలంగాణా లైఫ్ సైన్సెస్ సిఇఓ సర్వేశ్ సింగ్, యామ్జెన్ ఇండియా ఎండీ నవీన్ గుళ్లపల్లి, ఇడి శ్రీను కొసరాజు, అనుమిత తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై వరుణయాగం

విజయవాడ,ఆగస్ట్11 : లోకకల్యాణార్థం, సమృద్ధిగా వర్షాలు కురవాలని ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం దగ్గర త్రయాహ్నిక వరుణ యాగాలు, వరుణ జపాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జరిపించనుంది. ఈ మేరకు దేవదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఈనెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ప్రత్యేక వైదిక కార్యక్రమాలు నిర్వహించనుంది. దుర్గాఘాట్, పాత యాగశాల వేదికలుగా మూడురోజుల పాటు విశేష హోమాలు, జపాలు, ఘటాభిషేకాలు జరగనున్నాయి. ఇందుకోసం దేవాలయ అధికారులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో వర్షాలు లేకపోవడంతో వరుణయాగం నిర్వహించాలని తలపెట్టారు.

## ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ కొనసాగింపు

అమరావతి,ఆగస్ట్11 : ఆక్వా రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఆక్వా రైతన్నలకు విద్యుత్ రాయితీ కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అన్నదాతలకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50లకే అందించనుంది. ఈ మేరకు ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీపై మంగళవారం ఎనర్జీ శాఖ జీవో ఆర్టీ నంబర్-57 జారీ చేసింది. కొత్తగా ప్రకటించిన ఆక్వా జోన్లలోని అర్హత కలిగిన అన్ని ఆక్వా ఫారాలకు రూ.1.50లకే యూనిట్ రాయితీని ఏపీ సర్కార్ కల్పించనుంది. చట్టాల కింద రిజిస్టరైన అన్ని అర్హత కలిగిన ఆక్వా ఫారాలకు కూడా రూ.1.50లకే యూనిట్ విద్యుత్‌ను ఏపీ సర్కార్ అందించనుంది. సుమారు 6,500 రిజిస్టర్డ్ ఆక్వా ఫారాలకు ఈ రాయితీ వర్తించనుంది. భవిష్యత్తులో రిజిస్ట్రేషన్ పొందే అర్హత కలిగిన ఈ ఫారాలకు కూడా రిజిస్ట్రేషన్ తేదీ నుంచి రాయితీ కల్పించనుంది. 2026 జూన్ 1వ తేదీ నుంచి రూ.1.50లకే యూనిట్ రాయితీని అమలు చేయనుంది. ఆక్వా ఉత్పత్తి వ్యయంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతన్నలకు ఏపీ సర్కార్ నిర్ణయంతో ఊరట కలిగింది. ప్రపంచ ఆక్వా ఎగుమతుల మార్కెట్‌లో పోటీ ధర, నాణ్యతతో నిలదొక్కుకునేందుకు ఈ విద్యుత్ రాయితీ అందించనుంది. ఆక్వా రైతుల వివరాలను మత్స్యశాఖ ఆఎ÷ూఅక్షఓలకు అందించనుంది. మత్స్యశాఖ ప్రతిపాదనను పరిశీలించిన అనంతరం రాయితీ విస్తరణకు ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

## కేరళ ఇకనుంచి కేరళంగా మార్పు

న్యూఢిల్లీ,ఆగస్ట్11 : కేరళ రాష్ట్రం పేరును కేరళంగా మార్చేందుకు ఉద్దేశించిన బిల్లుకు లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలిపింది. విపక్ష సభ్యుల ఆందోళనల మధ్యే బిల్లును సభలో ప్రవేశపెట్టి మూజువాణి ఓటుతో ఆమోదించారు. రాష్ట్రం పేరును కేరళంగా మార్చాలని కోరుతూ కేరళ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును తీసుకొచ్చింది. అయితే, బిల్లుపై చర్చ జరుగుతున్న సమయంలో విపక్ష సభ్యులు సభలో ఆందోళనకు దిగారు. దీంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ బిల్లుపై ప్రక్రియను కొనసాగించిన సభ.. చివరకు మూజువాణి ఓటుతో ఆమోదించింది. తదుపరి ప్రక్రియలో భాగంగా బిల్లును రాజ్యసభకు పంపనున్నారు. రాష్ట్ర అధికారిక పేరును మలయాళంలో 'కేరళం'గా ఉపయోగిస్తున్న నేపథ్యంలో అదే పేరును రాజ్యాంగపరంగానూ అమలు చేయాలన్న డిమాండ్ చాలాకాలంగా ఉంది. ఈ నేపథ్యంలో కేంద్రం తీసుకొచ్చిన సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం లభించింది.

# ఎయిడ్స్ రహిత తెలంగాణ లక్ష్యం

- నేడు హైదరాబాద్‌లో అవగాహనా ర్యాలీ
- వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



హైదరాబాద్,ఆగస్ట్11 : ఎయిడ్స్ రహిత తెలంగాణ తమ లక్ష్యమని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు బుధవారం భారీ ర్యాలీని నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఆగస్టు 12 నుంచి రెండు నెలల పాటు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. హెచ్ఐవీ, ఎయిడ్స్, సిఫిలిస్ నియంత్రణెళి లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం ఉదయం 7 గంటలకు హైదరాబాద్‌లో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు చెప్పారు. ఐమాక్స్ పక్కన ఉన్న హెచ్ఎండీఏ గ్రౌండ్స్ నుంచి నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ కొనసాగనుందని మంత్రి తెలిపారు. సుమారు 1500 మంది ర్యాలీలో పాల్గొననున్నట్లు వెల్లడిం చారు. హెచ్ఐవీ బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందిం చడంపై ప్రత్యేక దృష్టి సారించా మని మంత్రి తెలిపారు. హెచ్ఐవీ ఇతరులకు, ముఖ్యంగా పుట్టబోయే శిశువులకు సంక్రమించ కుండా అవగాహన కల్పిస్తున్నామన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ నిర్మూలన ప్రచారంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. 'బి పాజిటివ్ టు స్టాప్ హెచ్ఐవీ పాజిటివ్' నినాదంతో అవగాహన కల్పించ నున్నట్లు తెలిపారు. తెలంగాణను హెచ్ఐవీ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. కాగా.. రేపు ఈ ర్యాలీని మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్.. జెండా ఊపి ప్రారంభించనున్నారు. కాలేజీ విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు ర్యాలీలో పాల్గొననున్నారు.

## నిర్ణీత గడువులోగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తి

- నిర్లక్ష్యాన్ని,పనుల్లో ఆలస్యాన్ని అస్సలు సహించేది లేదు
- ప్రజలకు మాట ఇచ్చాం...మాట ప్రకారం చేసి తీరాల్సిందే
- ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేద్దాం
- మ్యాన్ పవర్ పెంచి..మూడు షిఫ్టుల్లో పనులు చేయాలి
- రాత్రి వేళల్లో 11 నుండి ఉదయం 6గంటల వరకు నిరంతరాయంగా పనులు
- కారిడార్ కింద బిటి రోడ్డు పనులు ఈ నెలాఖరుకు పూర్తి చేయాల్సిందే
- ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ సమీక్షలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్ట్11 : రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిర్ణీత గడువులోగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పను లు పూర్తి కావాల్సిందేనని,నిర్లక్ష్యాన్ని,పనుల్లో ఆలస్యాన్ని అస్సలు సహించేది లేదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల పురోగతిపై రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో ఆర్ అండ్ బి సి.ఈ ధర్మారెడ్డి, పలువురు అధికారులు,నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. అటు వైపు నిత్యం ప్రయాణించే వారికి ఏళ్ల తరబడి నరకప్రాయంగా మారిందని, అందుకోసమే 2026 దసరా నాటికి పూర్తి చేస్తామని ప్రజలకు మాట ఇచ్చాం...మాట ప్రకారం చేసి తీరాల్సిందేనని సమీక్షలో మంత్రి పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పూర్తి జవాబుదారిగా వ్యవహరిస్తుందనీ,ఏళ్ల తరబడి అవస్థ పడుతున్న ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సురక్షిత ప్రయాణం అందించేలా చేద్దామని,అందుకు అనుగుణంగా అధికారులు మనసుపెట్టాలని ప్రత్యేకంగా కోరారు. మ్యాన్ పవర్ పెంచి..మూడు షిఫ్టుల్లో పనులు చేయాలనీ,రాత్రి వేళల్లో 11 నుండి ఉదయం 6గంటల వరకు నిరంతరాయంగా పనులు జరగాలనీ మంత్రి ఆదేశించారు.కారిడార్ కింద 6.25కి.మీ బిటి రోడ్డు పనులు ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని తేల్చి చెప్పారు. ప్రతి పది రోజులకు ఒకసారి తాను స్వయంగా క్షేత్రస్థాయి పనుల పురోగతి సమీక్షిస్తానని.. అందుకు తగ్గట్టుగా రోజువారీ వర్క్ ప్రోగ్రెస్ అధికారులు సమీక్షించాలని మంత్రి ఆదేశించారు. ÷-రస్తుతం క్షేత్ర స్థాయిలో నడుస్తున్న పనులపై మంత్రి కూలంకషంగా చర్చించారు.. సైట్ లోని కచ్చితమైన వాస్తవ పరిస్థితులు చెప్పాలని మంత్రి అధికారులు,వర్క్ ఏజెన్సీని అడిగారు. ప్రస్తుతం ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ 60? మేర పనులు పూర్తయ్యాయని మరో 40శాతం పనులు వేగంగా జరుగుతున్నాయని అధికారులు,వర్క్ ఏజెన్సీ ప్రతినిధులు వివరించారు. ఇరువైపుల లాంచింగ్ గడ్డర్లతో పనుల్లో వేగం పెంచాలనీ మంత్రి సూచించారు. ఉప్పల్ వైపు నుండి జరుగుతున్న పనుల పురోగతిని మంత్రి ఆరా తీశారు..ఇప్పటికే ఒక స్లాబ్ పూర్తయిందని,రెండో స్లాబ్ పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాత్రిపూట పనుల వల్ల,వర్షాల వల్ల నిర్మాణం పూర్తికి మరింత సమయం పట్టే అవకాశం ఉన్నదనీ నిర్మాణ సంస్థ సమీక్ష సందర్భంగా విజ్ఞప్తి చేసింది. 2026 అక్టోబర్ 31 నాటికి అందుబాటులోకి తెస్తామని ఇప్పటికే డెడ్ లైన్ పెట్టుకున్నాం..ప్రజల ట్రాఫిక్ ఇబ్బందులు గురించి ఆలోచించాలని మంత్రి అన్నారు. వర్క్ ఏజెన్సీ విజ్ఞప్తి పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. నుల్లో మరింత వేగం పెంచాలని,మ్యాన్ పవర్ పెంచి మూడు షిఫ్టుల్లో పనిచేయాలని తెగేసి చెప్పారు. నెలకు ఆరు స్లాబుల చొప్పున పూర్తి చేస్తామని నిర్మాణ సంస్థ మంత్రికి తెలిపింది. అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు సమాంతరంగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. 2026 సంవత్సరంలో ఎట్టి పరిస్థితుల్లో ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిందేనని ఆర్ అండ్ బి అధికారులు,వర్క్ ఏజెన్సీ ఆ దిశగా పనిచేయాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఆ సంస్థతో సిఎం సోదరుడికి సంబంధం లేదు

- నిబంధనల మేరకే సంస్థకు భూ కేటాయింపులు
- మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ



హైదరాబాద్,ఆగస్ట్11 : టెసరాట్ సంస్థకు భూ కేటాయింపుల అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని తెలంగాణ ఐటి మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. సీఎం సోదరులకు భూ కేటాయింపులు చేశారంటూ ఆయన అవాస్తవాలు మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. మీడియాతో చిట్‌చాట్‌లో శ్రీధర్‌బాబు మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో ఎకరం రూ.90లక్షలకు ఇస్తే.. మేం రూ.కోటిన్నరకు ఇచ్చాం. బోర్డు డిసైడ్ చేసిన దానికంటే రూపాయి కూడా తక్కువకు ఇవ్వలేదు. 32 మంది దరఖాస్తు చేసుకుంటే అందులో ఒకటి టెసరాట్ కంపెనీ. నిబంధనల ప్రకారమే కేటాయింపులు జరిగాయి. ఆ సంస్థతో సీఎం రేవంత్ సోదరులకు సంబంధం లేదు. సోషల్ మీడియా పోస్టుల ఆధారంగా ఆయన ఆరోపణలు చేయడం.. ఐదు ఎకరాల్లో రూ.34 కోట్లతో ఏర్పాటయ్యే కంపెనీని రూ.200 కోట్ల సంస్థగా కేటీఆర్ చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ముడుపులు తీసుకునే కంపెనీలకు భూములు ఇచ్చారా? తక్కువ ధరకు ఎందుకు ఇచ్చారో కేటీఆర్ సమాధానం చెప్పాలి. మీడియాలో వస్తుందని నోటికొచ్చినట్లు మాట్లాడటం సరికాదు. పీఎం ఏక్తామాల్ టెండర్లు పారదర్శకంగా జరిగాయి. పరిశ్రమలు రావొద్దనే హిడెన్ అజెండాతో కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారు. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. నా శాఖలో జరిగే ప్రతి నిర్ణయం నాకు తెలుసు. ఎవరో చెప్తే నేను పనిచేసే రకం కాదు. బీఆర్ఎస్ హయాంలో లీజుకు ఇచ్చిన భూములను రెగ్యులరైజ్ చేశారు. అప్పుడు కేటీఆర్‌కు తప్పనిపించలేదా అని అన్నారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం కలలో మాటని శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు.

## మండలస్థాయి ప్రజావాణి నిర్వహణ

### జీవీ విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,ఆగస్ట్11 : తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనుంది. ఈ మేరకు జీవో ఎంఎస్ నంబర్-4 ద్వారా ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజావాణిపై ఎంపీడీవోలకు శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించనుంది. ఆగస్టు 13వ తేదీన ఉదయం10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వారికి శిక్షణ ఇవ్వనుంది. హైదరాబాద్ ప్రజాభవన్‌లో ఈ శిక్షణ కార్యక్రమం జరగనుంది. మండల నోడల్ అధికారులైన ఎంపీడీవోలు తప్పనిసరిగా ఈ శిక్షణకు హాజరు కావాలని తెలంగాణ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది.

## సగర్వంగా హర్ ఘర్ తిరంగా

### ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ పోస్ట్

న్యూఢిల్లీ,ఆగస్ట్11 : భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీమంగళవారం ఓ వీడియో పోస్టు చేశారు. ఆగస్టు 15న జెండా పండుగను ప్రజలంతా సగర్వంగా నిర్వహించుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశ ప్రజలంతా 'హర్ ఘర్ త్రివర్ణ' ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించాలని మోదీ విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ మాట్లా డుతూ.. 'ఆగస్టు 15ని గర్వంగా జరుపుకోండి, స్వాతంత్ర్యసమరయోధులకు నివాళులు అర్పించండి, వికసిత్ భారత్ కోసం ప్రతిజ్ఞ చేయండి. హర్ ఘర్ తిరంగా, ఘర్ ఘర్ తిరంగా, హర్ మన్ తిరంగా' అని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంటిలోనూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఓ వేడుకలా నిర్వహించాలని కోరారు. త్రివర్ణ పతాకం మనకు గర్వకారణమని, దేశం కోసం ఎల్లప్పుడూ సేవలందిం చేందుకు అది నిరంతరం స్ఫూర్తినిస్తుందని ప్రధాని చెప్పుకొచ్చారు. ఈసారి హర్ ఘర్ తిరంగా ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొని, భారత్ నిర్మాణానికి దోహదపడాలని ఆకాంక్షించారు. అలాగే, ఈ ఏడాది వందేమాతరం జాతీయ గీతం ఇతివృత్తంగా వేడుకలు నిర్వహించనున్నట్లు మోదీ పేర్కొన్నారు.

## అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డుకు తొలగిన అడ్డంకులు

### భూసేకరణపై దాఖలైన పిటిషన్లు కొట్టివేత

అమరావతి,ఆగస్ట్11 : ఏపీ రాజధాని అమరావతి సీడ్‌యాక్సెస్ రోడ్డు పనులకు అడ్డంకులు తొలగాయి. రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ విషయంలో అధికారులు చట్ట నిబంధనలను అనుసరించలేదని.. భూసేకరణ నోటిఫికేషన్, దానికి అనుగుణంగా ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయాలని పలువురు రైతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వం తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. నిబంధనల ప్రకారమే భూసేకరణ చేపడుతున్నామని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం ఇటీవల తీర్పును రిజర్వు చేసింది. తాజాగా ఆ పిటిషన్లను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ప్రక్రియను అడ్డుకోలేమని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చల్లా గుణరంజన్ తీర్పు ఇచ్చారు. అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ విషయంలో అధికారులు చట్టనిబంధనలు అనుసరించలేదని, భూసేకరణ నోటిఫికేషన్‌తో పాటు దానికి అనుగుణంగా ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ పెనుమాక, ఉండవల్లి గ్రామాలకు చెందిన పలువురు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

## శ్రీకాళహస్తి హత్య కేసును ఛేదించిన పోలీసులు

### హంతకులు నలుగురిని అరెస్ట్ చేసినట్లు వెల్లడి

తిరుపతి,ఆగస్ట్11 : శ్రీకాళహస్తిలో సంచలనంగా మారిన హత్య కేసు ను తిరుపతి జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ కేసుకు సంబంధించి అంతర్రాష్ట్ర నేరచరిత్ర కలిగిన నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఆగస్టు 2న రాత్రి 7:30 గంటల సమయంలో శ్రీకాళహస్తి పీఆర్ గేట్ ప్రాంతంలో స్వర్ణముఖి నది కట్టపై శివ అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. కేసు నమోదు చేసిన పోలీసులు.. టెక్నికల్ ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించారు. వారిని అరెస్ట్ చేసి.. హత్యకు ఉపయోగించిన ఆయుధాలు, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడుకు చెందిన ముగ్గురు, పుత్తూరుకు చెందిన ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై తమిళనాడు రాష్ట్రంలో గతంలో పలు క్రిమినల్ కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. చెన్నైకి చెందిన థొప్పై గణేశన్ గ్యాంగ్‌తో నిందితులకు సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. హత్యకు ఉపయోగించిన బైక్, రెండు కత్తులు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం ప్రత్యేక పోలీసు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. నిందితులపై పీడీ యాక్ట్ నమోదు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు.

# సంపాదకీయం

## జార్ఖండ్ ఆందోళనపై దృష్టి సారించాలి !

పరీక్ష ఏదైనా లీకులు సర్వ సాధారణం అవుతున్నాయి. పరీక్షలు రాసిన విద్యార్థులు నష్టపోతున్నారు. ఏడాదంతా కష్టపడి పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్ దెబ్బతింటోంది. కొందరు దగుల్బాజీలు కాసులకు కక్కుర్తి పడడంతో ఉజ్వల జీవితాన్ని విద్యార్థులు కోల్పోతున్నారు. మొన్నటి వరకు నీట్ గొడవ ముగిసిం దనుకుంటే.. ఇప్పుడు జార్ఖండ గొడవ మొదలయ్యింది. ఇక్కడ ఉన్నది ఇండియా కూటమి ప్రభుత్వమే. సిఎం హేమంత్ సోరేన్ ప్రభుత్వం కూడా ఇందుకు బాధ్యత వహించాలి. అలాగే రాహుల్ కూడా దీనిపై సమాధానం చెప్పాలి. కేంద్రంలో హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని అంటున్న రాహుల్ ముందు జార్థం÷–డ్ వెళ్లి అక్కడి విద్యార్థులకు సమాధానం చెబితే బాగుండేది. పరీక్షలు ఏవైనా, ఎక్కడ లీకైనా పాలకులు బాధ్యత వహించాల్సిందే. కేంద్రంలో మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన తరవాత, పరీక్షల సంస్కరణలకు ఎన్‌డిఎ సర్కార్ నడుం బిగించింది. నందన్ నీలేకన్ నేతృత్వంలో నిపుణుల కమిటీని వేసింది. లీకేజ్ వీరులపై చర్యలు తీసుకునేలా చట్టం తెచ్చింది. పదికోట్ల వరకు జరిమానా, పదేళ్ల వరకు జైలు శిక్ష విధించనున్నారు. ఇప్పుడు దీనిని ఉపయోగించి జార్ఖండ్ దోషులపై తొలి చర్యకు ఉపక్రమించాలి. ఇందుకోసం రాహుల్ కూడా పట్టుబట్టాలి. కేవలం అమిత్ షా రాజీనామా చేయాలన్న రాజకీయ డిమాండ్‌తో పార్లమెంట్‌ను అడ్డుకుంటూ విలువైన ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. పార్లమెంట్ నడవకుండా చేస్తున్నారు. దీనిపై ఇప్పటికే కేంద్రం చర్యలు తీసుకున్నందున, ఇక జార్ఖండ్‌పై రాహుల్ దృష్టిసారిస్తే మంచిది.మరోవైపు జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 14వ ప్రిలిమినరీ పరీక్షలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు ప్రారంభించింది. ఈ వ్యవహారంపై రాష్ట్ర సిఐడి నమోదు చేసిన కేసు ఆధారంగా గత వారం ఇది ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులు చేస్తున్న ఆందోళనల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. విద్యార్థులతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం, హేమంత్ సోరెన్ నేతృత్వంలోని జార్ఖండ్ ప్రభుత్వం నియామకాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై సిఐడి, ఇడి దర్యాప్తులకు అంగీకరించింది. విద్యార్థులతో జరిగిన సమావేశం అనంతరం మంత్రి సుదివ్య కుమార్ సోను మాట్లాడుతూ.. విద్యార్థులు లేవనెత్తిన డిమాండ్లలో దాదాపు 98 శాతం అంశాలను ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. 2023, 2025 సంవత్సరాలకు సంబంధించిన బ్యాక్‌లాగ్ నియామక పరీక్షలతో పాటు 14వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షను రద్దు చేయడానికి ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు. అయితే సర్వీస్ కమిషన్ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ పరీక్షను రద్దు చేయడం, అలాగే నియామక పరీక్షల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై సిబిఐ దర్యాప్తు జరిపించాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించలేదు. మంత్రి సుదివ్య కుమార్ సోను ప్రకారం.. సిజిఎల్ పరీక్షను రద్దు చేయాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏకపక్షంగా అంగీకరించలేదని తెలిపారు. ఈ పరీక్ష హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాల పరిధిలో నిర్వహించబడినందున, ప్రభుత్వం స్వయంగా దానిని రద్దు చేయలేదని వివరించారు. అయితే ప్రభుత్వం తమ డిమాండ్లలో 98 శాతం అంగీకరించిందన్న వాదనను నిరసన చేస్తున్న విద్యార్థులు తిరస్కరించారు. విద్యార్థులు ప్రభుత్వ ప్రతిపాదనపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సోమవారం 'విధానసభ ఘెరావ్' నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తమ ప్రధాన డిమాండ్ అయిన సిబిఐ దర్యాప్తును ప్రభుత్వం అంగీకరించలేదని విద్యార్థి నాయకులు పేర్కొన్నారు. తమ డిమాండ్ల లో 98 శాతం నెరవేర్చామని ప్రభుత్వం చెప్పడం వాస్తవానికి విరుద్ధమని వారు ఆరోపించారు. 13 పరీక్షలను రద్దు చేయాలని తాము డిమాండ్ చేయగా, ప్రభుత్వం కేవలం మూడు పరీక్షలను మాత్రమే రద్దు చేసిందని ఓ విద్యార్థి నాయకుడు పేర్కొన్నారు. అవకతవకలపై కేవలం సిఐడి దర్యాప్తుపైనే ఆధారపడటాన్ని కూడా విద్యార్థి నాయకులు విమర్శించారు. గతంలో సిఐఇడిపై పలు విషయాల్లో 'కప్పిపుచ్చే ప్రయత్నాలు' చేసిందనే ఆరోపణలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. నియామక పరీక్షల్లో జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై నిజాలను వెలుగులోకి తీసుకురావడానికి, బాధ్యులను గుర్తించడానికి స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ అవసరమని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వానికి తమ డిమాండ్లను శాంతి యుతంగా వివరించాలని విద్యార్థి నాయకులు సూచించారు.సర్వీస్ కమిషన్ 14వ ప్రిలిమినరీ పరీక్షలో అవకతవకల ఆరోపణలపై ఇడి రంగంలోకి దిగడంతో ఈ వ్యవహారం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఒకవైపు ప్రభుత్వం ఇడి, సిఐడి దర్యాప్తులకు అంగీకరించగా, మరోవైపు విద్యార్థులు మాత్రం సిబిఐ వంటి స్వతంత్ర దర్యాప్తు కోరుతూ తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు న్యాయం జరిగేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది. అవకతవకు కారకులైన వారిని ఊచలు లెక్క బెట్టేలా చేయాలి. అప్పుడే వారికి న్యాయం జరుగతుంది. అలాగే ఇతరులకు తగిన గుణపాఠం కలిగేలా కొత్త చట్టం ద్వారా చర్యలు తీసుకోవాలి.

## మెడికో ప్రియాంక డెడ్‌బాడీకి పోస్ట్‌మార్టమ్ పూర్తి

- భౌతిక కాయాన్ని స్వగ్రామం తరలింపు
- తల్లిదండ్రులను పరామర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి
- అండగా ఉంటామన్న రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్





హైదరాబాద్,ఆగస్ట్12 : మెడికో ప్రియాంక మృతదేహానికి గాంధీ దవాఖానలో పోస్టుమార్టం పూర్తయింది. ప్రియాంక అంత్యక్రియలు సోమవారం మధ్యాహ్నం నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఏపీలోని రాజమహేంద్రవరంలో ఈనెల 3న దుండగులు మద్యం మత్తులో కారుతో ఢీకొట్టిన ఘటనలో గాయపడిన మెడికో ప్రియాంక ఆదివారం మధ్యాహ్నం మృతి చెందింది. బ్రెయిన్‌డెడ్‌తో ఆమె మృతిచెందినట్టు సికింద్రాబాద్‌లోని కిమ్స్ వైద్యులు ధ్రువీకరించారు. పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రియాంక మృతదేహాన్ని ప్రైవేట్ దవాఖాన నుంచి గాంధీ దవాఖానకు తరలించారు. దవాఖానలో చికిత్స పొందుతూ తిరిగి వస్తుందనుకున్న ప్రియాంక ఇక ఎప్పటికీ తిరిగిరాదని తెలిసి తల్లిదండ్రులు వెంకటేశ్, చంద్రకళ రోదనలు మిన్నంటాయి. స్వగ్రామం ఎక్లాస్‌పురం గ్రామం శోక సంద్రంలో మునిగిపోయింది. మెడికో విద్యార్థిని ప్రియాంక కేసుపై రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పందించారు. రాజమండ్రి ఘటనపై ఎలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా 3 గంటల్లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. సోమవారం గాంధీ ఆస్పత్రికి చేరుకున్న ఎమ్మెల్యే.. ప్రియాంక కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసులో అలసత్వానికి తావులేదని.. లోతైన విచారణ పూర్తి చేసినట్లు చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారన్నారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరించామని, ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అమ్మాయిని వ్యక్తిత్వ హననం చేస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవద్దని హితవుపలికారు. సోషల్ మీడియాలో వస్తోన్న అపోహలు, తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మవద్దన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. మరోవైపు హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో.. ప్రియాంక మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి కావడంతో గద్వాల్ జిల్లా అయిజా మండలం ఏక్లాస్‌పూర్‌కు ప్రియాంక డెడ్‌బాడీని కుటుంబసభ్యులు తరలించారు. తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి, రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే శ్రీనివాస్ గాంధీ ఆస్పత్రికి చేరుకుని.. ప్రియాంక తండ్రిని ఓదార్చారు. ప్రియాంక మృతదేహం వెంట ఏక్లాస్‌పూర్ గ్రామానికి రాజమండ్రి టీడీపీ అధ్యక్షుడు వెంకట రమణా చౌదరి వెళ్లనున్నారు. అలాగే ఏపీ మంత్రి టీజీ భరత్.. ప్రియాంక స్వగ్రామానికి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన రూ.20 లక్షల చెక్‌ను ప్రియాంక తండ్రికి మంత్రి అందజేయనున్నారు.

## రేణుకాస్వామి హత్య కేసులో కీలక పరిణామం





### ఏ4 నిందితుడు ప్రదోశ్ అప్రూవర్‌గా మారేందుకు కోర్టులో పిటిషన్

బెంగళూరు,ఆగస్ట్11 : కర్ణాటకలో సంచ ల నం సృష్టించిన చిత్రదుర్గ రేణుకాస్వామి హ త్య కేసులో కీలక పరిణామం చోటు చేసు కుంది. ఈ కేసులో ఏ4 నిందితుడిగా ఉన్న ప్రదోశ్ అప్రూవర్‌గా మారేందుకు కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆ పిటిషన్‌లో నటుడు దర్శన్‌కు వ్యతి రేకంగా పలు తీవ్రమైన ఆరోపణలను పిటిషన్ ద్వారా కోర్టుకు సమర్పించారు. ఈ కేసుకు సం బంధించిన పూర్తి వివరాలను బహిరంగంగా వెల్లడించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్టు, తాను ఈ కేసులో ఇరుక్కోవడానికి దర్శన్ ఒత్తిడే కారణమని ఆయన ఇటీవల కోర్టుకు సమర్పించిన పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషన్ లో పేర్కొన్న వివరాల ప్రకారం.. హీరో దర్శన్ మొదట రేణుకాస్వామిని దూషించి ఆ తర్వాత కొట్టారని అంతేగాక చెప్పుతో కొట్టాలని పవిత్ర గౌడకు దర్శన్ సూచించినట్లు ప్రదోశ్ ఆరోపిం చారు. అయితే రేణుకా స్వామిని హత్య చేయా లనే ఉద్దేశం తనకు లేదని, అక్కడ ఉన్న కొందరురేణుకాస్వామిని చంపాలని నిర్ణయిం చుకున్నారని, దాడిని ఆపేందుకు తాను ప్రయ త్నించినా ఎవరూ తన మాట వినలేదని పిటి షన్‌లో పేర్కొన్నారు. సంఘటన సమయంలో రేణుకాస్వామికి భోజనం, నీరు ఇచ్చింది తానేనని.. అనంతరం రేణుకాస్వామి మొబైల్ ఫోన్‌ను తీసుకుని పరిశీలించగా మరిన్ని వివ రాలు బయటపడ్డాయని ప్రదోశ్ తన పిటిష న్‌లో పేర్కొన్నారు. అయితే.. ఈ కేసులో ప్రదో శ్‌తో పాటు మరో ఇద్దరు నిందితులు కూడా అప్రూవర్లుగా మారేందుకు సిద్ధమైనట్లు సమా చారం. అయితే వీరి అభ్యర్థనలను కోర్టు అం గీకరించాల్సి ఉంది. కోర్టు అనుమతి లభిస్తే కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు అధి కారికంగా వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రదోశ్ పిటిషన్‌లో చేసిన ఆరోపణలు నిజమని కోర్టు ఇంకా నిర్ధారించలేదు. ఈ నేపథ్యంలో ఆయన వాంగ్మూలం, పిటిషన్‌లోని అంశాలు కేసు దర్యాప్తు, తదుపరి న్యాయ పక్రియలో ఎంతవరకు ప్రభావం చూపుతా య నేది ఆసక్తి కరంగా మారింది. తాజా పరిణా మాలతో ఈ కేసు మరోసారి తీవ్ర చర్చకు దారి తీయగా దర్శన్‌కు మరిన్ని చిక్కులు తప్పేలా లేవు.

## రాంచీలో విద్యార్థుల ఆందోళన



- విద్యార్థుల నిరసనలతో ద్దరిల్లిన రాజధాని

రాంచీ,ఆగస్ట్11 : ఝార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పేపర్ లీక్ ఉదంతంపై విద్యార్థుల నిరసనలు కీలక దశకు చేరుకు న్నాయి. ఈ విషయంలో ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో విద్యార్థులు అసెంబ్లీ వరకూ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వివిధ జిల్లాల నుంచి వేలాదిగా విద్యార్థులురాజధాని రాంచీకి తరలివచ్చారు. ప్రభుత్వం తమ డిమాండ్స్‌పై స్పందించాల్సిం దేనంటూ విద్యార్థులు నినదించారు. విద్యార్థులు భారీగా తరలివస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కూడా అప్రమత్తంగా వ్యవహరి స్తోంది. లా అండ్ ఆర్డర్ సమస్య లేకుండా అనేక జాగ్రత్తలు తీసుకుంది. పలు కూడళ్లు, రహదారులపై బారికేడ్లను ఏర్పాటు చేసింది. సున్నిత పరిస్థితులున్న ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేసింది. భారీగా పోలీసులను మోహరించింది. రాంచీలో నేడు ఇప్పటికే స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. రాజధానికి వచ్చే వారి సంఖ్యను వీలైనంతగా పరిమితం చేసేందుకు పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. జిల్లాలు, రాష్ట్ర రహదారులపై విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. పేపర్ లీక్స్ ఉదంతంపై ఇప్పటివరకూ పలు మార్లు విద్యార్థులు, ప్రభుత్వం మధ్య చర్చలు జరిగిన విషయం తెలిసిందే. ఈ విషయంపై దృష్టి సారించేందుకు ప్రభుత్వం ఓ ప్రత్యేక ప్యానల్‌ను కూడా ఏర్పాటు చేసింది. అయితే, ప్రభుత్వ చర్యలపై పెదవి విరుస్తున్న విద్యార్థులు గతంలో ప్రకటించినట్టు అసెంబ్లీ వరకూ ర్యాలీ ప్రారంభించారు.

## తెలంగాణలో ముగిసిన సర్ ప్రక్రియ



### 73 లక్షల 95 వేల 954 ఓట్లు తొలంగించినట్లు సమాచారం

హైదరాబాద్,ఆగస్ట్11 :తెలంగాణలో ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ సర్ పక్రియలో 73 లక్షల 95 వేల 954 ఓట్లు తొలంగించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో సోమవారం 'సర్' పక్రియ ముగి యనుంది. ఇప్పటివరకు 2,64,30,494 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి అయింది. రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 3,38,26,448 ఉన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 78.14 శాతం డిజిట లైజేషన్ నమోదైంది. డిజిటలైజేషన్‌లో హైదరాబాద్ 58.58 శాతంతో చివరి స్థానంలో ఉంది. ఆతర్వాత స్థానాల్లో మేడ్చల్ ? మల్కాజిగిరి 63.82శాతం,రంగారెడ్డి 64.91శాతం రికార్డ య్యిం ది.అత్యధిక డిజిటలైజేషన్‌తో యాదాద్రి భువనగిరి 94.30 తొలి స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో మెదక్90.54శాతం, సూర్యాపేట90.43శాతం డిజిటలైజేషన్ పూర్తి అయింది. కుము రం భీమ్‌ఆసిఫాబాద్‌లో89.45శాతం, జగిత్యాలలో 89.60 శాతం పూర్తి అయింది. రెండుసార్లు గడువుపొడిగించిన హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో డిజిటలైజేషన్ పెరగలేదు.

## చేయూత కొత్త పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ

- ఆగస్టు 31 వరకు దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, ఆగస్టు 11: అర్హులైన పేదలు, బలహీన వర్గాలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా చేయూత సామాజిక భద్రత పింఛన్ పథకం కింద కొత్త పింఛన్ల మంజూరుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తొలిదశలో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి, హీమోఫీలియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నారు. కొత్త పింఛన్ల కోసం అర్హత ప్రమాణాల్లో ఎలాంటి మార్పు చేయలేదు. గత ప్రభుత్వాల హయాంలో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న ఎలిజిబిలిటీ క్రైటీరియానే ప్రస్తుత ప్రభుత్వం కూడా ప్రామాణికంగా తీసుకుంటోంది. 2014 నుంచి 2018 మధ్య జారీ చేసిన సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల్లోని నిబంధనల ప్రకారమే అర్హతను పరిశీలిస్తారు. ప్రజాపాలన వారోత్సవాలు, 99 రోజుల ప్రగతి ప్రణాళిక గ్రామసభలు, ప్రజావాణిలో ఇప్పటికే అందిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. గతంలో దరఖాస్తు చేసి, అవసరమైన అన్ని పత్రాలు సమర్పించిన వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. అవసరమైన పత్రాలు సమర్పించని వారు లేదా ఇప్పటి వరకు దరఖాస్తు చేయని అర్హులు కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హత నిర్ధారణ కోసం సంబంధిత శాఖల నుంచి అవసరమైన ధ్రువపత్రాలను పొందేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసు కుంటారు.

## యూపిఐ పేమెంట్స్‌పై ఛార్జీలు ఉండవు

- కమ్యూనిస్టులు అబద్దాల ప్రచారం తగదన్న నిర్మల



న్యూఢిల్లీ,ఆగస్ట్11:రూపే, గూగుల్‌పే, ఫోన్‌పే వంటి యూ న్గిడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)ల ద్వారా జరి పే లావాదేవీలకు ఛార్జీలు వసూలు చేస్తారన్న అనుమా నా లపై ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తోసిపు చ్చా రు. ముఖ్యంగా కమ్యూనిస్టులు ఇలాంటివి ప్రచారం చేయ డంలో ముందుంటారని ఎద్దేవా చేశారు. వీటిని ఉపయో గించే వినియోగదారుల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరని పేర్కొన్నారు. కొన్ని రకాల లావాదేవీలకు మాత్రర భవిష్యత్తులో మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) వసూలు చేసే అవకాశం ఉందని తెలి పారు. దీనిని ఇంకా ఖరారు చేయలేదని,తరువాత నోటిఫి కేషన్ ఇస్తామని చెప్పారు. ఛార్జీలు వసూలు చేసేందుకు వీలు కలిగేంచేలా చట్టాన్ని సవరించామేతప్ప,వినియోగదారుల నుంచి ఇప్పటి కి ప్పుడు వసూలు చేయడానికి కాదని చెప్పారు. ఏ వస్తు వుపై ఎండీఆర్ వసూలు చేయాలి, ఎంత ధరకు పరిమితం చేయాలన్న దాన్ని తరువాత నిర్ణ యిస్తామని తెలిపారు. యూపీఐ విధానాన్ని 2016లో ప్రారంభించగా, అప్పటి నుంచి ఉచితంగా సేవలు అందిస్తు న్నట్టు చెప్పారు. అది కొనసాగుతుందని తెలిపారు. చిరు వ్యాపారులపై భారం పడబోదన్నారు.అమెరికా ఒత్తిడి మేరకే యూపీఐ చెల్లింపు లపై రుసుములు వసూలు చేయాలని నిర్ణయించారని సీపీ ఎం సభ్యుడు జాన్ బ్రిట్టాస్ ఆరోపిం చారు. దీనిపై మంత్రి స్పందిస్తూ 'కమ్యూనిస్టులే అంత... వాస్తవాలు చెప్పరు. ఆపై వక్రీకరణలు' అని వ్యాఖ్యానించారు. సమాధానం వినే ధైర్యం లేని పిరికిపందలని విమర్శించారు.

## విషాదాన్ని మిగిల్సిన కొలంబియా భూకంపం

- 132కు చేరిన మృతుల సంఖ్య
- శిథిలాల కింద పెద్ద సంఖ్యలో ప్రజలు
- సహాయక చర్యలు ముమ్మరం చేసిన ప్రభుత్వం







న్యూఢిల్లీ,ఆగస్ట్11 : కొలంబియాలో భారీ భూకంపం పెను విషాదాన్ని మిగిల్చింది. సోమవారం పశ్చిమ కొలంబియాలో 7.4 తీవ్రతతో ఏర్పడిన భూకంపం ధాటికి మరణించిన వారి సంఖ్య 132కు చేరింది. మరో 570 మంది గాయపడ్డారు. శిథి లాల కింద చిక్కుకున్న వారిని రక్షించేం దుకు సహాయక బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. భూకంప కేంద్రం చోకో ప్రాంతంలోని శాన్ జోసె డెల్ పాల్మార్ సమీపంలో ఉన్నట్టు అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. భూకంపం సుమారు 107 కిలోమీటర్ల లోతులో సంభవించింది. దీని ప్రకంపనలు కొలంబియాలోని కాలీ, పెరీరా, మానిజాలెస్, బొగోటా తదితర ప్రాంతాల తోపాటు పొరుగు దేశాల్లోనూ నమోద య్యాయి. భూకంప ధాటికి అనేక ప్రాంతాల్లో భవనాలు కుప్పకూలాయి. కాలీలోని ఓ ఆసుపత్రిలో పీడియాట్రిక్, నియోనేటల్ విభాగాలు దెబ్బతిన్నాయి.శిథిలాల కింద చిక్కుకున్న పలువురిని రక్షణ సిబ్బంది వెలికితీశారు. ఆసుపత్రుల్లోని కొంతమంది రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాలీలోనే 30 శాతం వరకు ఆసుపత్రి నిర్మాణం దెబ్బతిన్నట్టు స్థానిక అధికారులు తెలిపారు. పెరీరా, కాలీ నగరాల్లో భవనాల కూలిపోవడంతో భారీగా ప్రాణనష్టం సంభవించింది. మానిజాలెస్‌లోని చారిత్రక కేథడ్రల్ టవర్ ఒకటి కూలిపోయింది. పలు ఇళ్లు, ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు కూడా దెబ్బతిన్నాయి. భూకంప తీవ్రత దృష్ట్యా కొలంబియా ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించింది. సహాయక చర్యలను వేగ వంతం చేసేందుకు సైనిక బలగాలను రంగంలోకి దించింది. శిథిలాల కింద చిక్కుకున్న వారిని సజీవంగా బయటకు తీసుకురావడమే



# అఖిలాండ శక్తి స్వరూపిణులు ఒకేచోట కొలువుదీరడం ప్రజల అదృష్టం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

బలగం టీవీ,వేములవాడ:
ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో బోనాల జాతర మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం ఆలయంలో కొలువుదీరిన శ్రీ ఉజ్జయిని మహంకాళి, శ్రీ ప్రత్యంగిరా, శ్రీ భగలాముఖి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. అఖిలాండ శక్తి స్వరూపిణులైన ముగ్గురు అమ్మవార్లు ఒకే చోట కొలువుదీరి భక్తులకు దర్శనమివ్వడం వేములవాడ ప్రజల అదృష్టమన్నారు.అమ్మవార్ల కరుణాకటాక్షాలతో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని, రైతులు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవార్లను ప్రార్థించినట్లు తెలిపారు.బోనాల జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్న ఆలయ కమిటీని అభినందించారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు సౌకర్యాల కల్పనలో కృషి చేస్తున్న కమిటీ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్‌గౌడ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తుమ్మ మధు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

## -బొప్పాపూర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, అశ్విని ఆసుపత్రిలో డీఎంహెచ్ఓ తనిఖీ

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట :
ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ సూచించారు. గంభీరావుపేట పీహెచ్‌సీ పరిధిలోని ఎన్ క్యూ ఏ ఎస్ గుర్తింపు పొందిన బొప్పాపూర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, ఎల్లారెడ్డిపేటలోని అశ్విని ప్రైవేట్ ఆసుపత్రిని డీఎంహెచ్ఓ సందర్శించి తనిఖీ చేశారు.బొప్పాపూర్ కేంద్రంలో వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, ల్యాబ్ పరీక్షలు, రికార్డుల నిర్వహణ, పారిశుధ్యాన్ని పరిశీలించారు. ఎన్ క్యూ ఏ ఎస్ ప్రమాణాలకు అనుగుణంగా సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.అశ్విని ఆసుపత్రిలో ఓపీ, ఐపీ, ప్రసూతి వార్డు, లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్, ల్యాబొరేటరీ, ఫార్మసీ, అత్యవసర సేవలు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, ఇన్ఫెక్షన్ కంట్రోల్, రోగుల రికార్డులను పరిశీలించారు. తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం, ప్రభుత్వ నిబంధనలను పాటించాలని, అవసరం లేని పరీక్షలు, శస్త్రచికిత్సలు చేయరాదని సూచించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తూ గర్భిణులు, నవజాత శిశువులకు నాణ్యమైన సేవలు అందించాలని, రోగుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నాగేంద్రబాబు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామకృష్ణ, పీహెచ్‌సీ వైద్యాధికారి సరియ అంజుమ్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీని ఓడించాలి.. దేశాన్ని కాపాడాలి

## -ఆగస్టు 14న నర్మల నుంచి ప్రజా చైతన్య యాత్ర

బలగం టీవీ,ఎల్లారెడ్డిపేట:
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 'బీజేపీ హటావో.. దేశ్ కీ బచావో' నినాదంతో ఆగస్టు 6 నుంచి 14 వరకు ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్లు సీపీఐ రాష్ట్ర నాయకుడు గుంటి వేణు తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో సీపీఐ రాష్ట్ర నాయకుడు గుంటి వేణు మాట్లాడుతూ ఇందులో భాగంగా ఈ నెల 14న ఉదయం 11 గంటలకు గంభీరావుపేట మండలం నర్మల ఎగువ మానేరు వద్ద ప్రజా చైతన్య యాత్ర ప్రారంభమవుతుందని అన్నారు .నర్మల నుంచి ప్రారంభమయ్యే యాత్ర గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మండలాల మీదుగా కొనసాగి ముస్తాబాద్‌లో నిర్వహించే బహిరంగ సభతో ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమానికి సీపీఐ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు.దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడి సుదర్శన్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం, ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, సామాజిక ఉద్రిక్తతలు పెరిగాయని అన్నారు . కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు నిర్వహిస్తున్న యాత్రలో రైతులు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, మదన కుమారస్వామి, మానవ హక్కుల వేదిక న్యాయవాది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి ఉట్టిపడేలా పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరపాలి..

## -కలెక్టర్ గరిమ అగ్రవాల్

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :
రాజన్న సి జిల్లాలో ఈ నెల 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులతో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, తప్పనిసరిగా హాజరయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.జెండా ఆవిష్కరణకు సంబంధించిన ఏర్పాట్లు, వేదిక, గ్రౌండ్ తదితర ఏర్పాట్లను పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా

వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలు, జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అవగాహన కలిగే విధంగా స్టాళ్లలో ప్రదర్శించాలని సూచించారు.దేశభక్తిని ప్రతిబింబించేలా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసేందుకు



సంబంధించిన ప్రతిపాదనలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథి ప్రసంగం కోసం జిల్లాలోని వివిధ శాఖలు చేపట్టిన ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సంక్షిప్త నివేదికలను జిల్లా పౌర సంబంధాల అధికారికి అందజేయాలని ఆదేశించారు.జిల్లాకు చెందిన ప్రముఖులు, వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న వ్యక్తులు వేడుకలకు హాజరయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రతి ప్రభుత్వ శాఖ తమ కార్యాలయాల్లో కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించడంతో పాటు జిల్లా స్థాయి వేడుకలకు అధికారులు, సిబ్బంది హాజరయ్యేలా చూడాలని తెలిపారు. వేడుకల సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, అధికారులు, విద్యార్థులకు అవసరమైన మేర తాగునీటి వసతి ఏర్పాట్లు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్ఓ జయశ్రీ, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, సంబంధిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుట్ర చేసి హత్య.. బీఆర్ఎస్‌పై నింద మోపే యత్నం..




## -సూత్రధారులు, పాత్రధారులు ఎవరైనా వదలొద్దు..
## -హత్య రాజకీయాలను సహించం..
## - బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :
సిరిసిల్ల పట్టణంలో వెంగళ వెంకటేశం హత్యను బీఆర్ఎస్ పార్టీకి, ఆ పార్టీ నాయకులకు ఆపాదించే ప్రయత్నం జరిగిందని, హత్యకు సంబంధించి సూత్రధారులు, పాత్రధారులు, కుట్రదారులు ఎవరైనా సరే పూర్తి స్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వెంకటేశం హత్య ను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా తోట ఆగయ్య మాట్లాడుతూ వెంకటేశం హత్య ఇది అత్యంత తీవ్రమైన ఘటన అని అన్నారు . కొంతమంది రాజకీయ నాయకులు కలిసి కుట్రకు పాల్పడి వెంకటేశాన్ని హత్య చేసి, ఆ నేరాన్ని బీఆర్ఎస్ పార్టీకి అంటగట్టే ప్రయత్నం చేశారనే అనుమానాలు ఉన్నాయని,ఈ ఆరోపణలపై పోలీసులు లోతైన దర్యాప్తు చేపట్టాలని కోరారు.వెంకటేశం హత్య కేసులో కేవలం ప్రత్యక్షంగా పాల్గొన్న వారినే కాకుండా.. హత్యకు ప్రణాళిక రచించినవారు, సహకరించినవారు, ప్రోత్సహించినవారు, తెరవెనుక ఉండి వ్యవహారం నడిపినవారిని సైతం గుర్తించాలని అన్నారు. కేసు దర్యాప్తులో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధ్యులందరినీ అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచాలని డిమాండ్ చేశారు.సిరిసిల్ల పోలీసులపై తమకు పూర్తి విశ్వాసం ఉందని,పోలీసులు కేసులోని ప్రతి కోణాన్ని వెలికితీయాలని,హంతకులు ఎవరైనా, కుట్రదారులు ఎవరైనా, వ్యూహకర్తలు ఎవరైనా చట్టం ముందు నిలబెట్టాలని అన్నారు.వెంకటేశం హత్య ఘటనను రాజకీయంగా ఉపయోగించుకునే ప్రయత్నాలను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఒక నిండు ప్రాణం బలైందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ.. వెంకటేశం మృతి ఘటనపై తొలుత నెలకొన్న అనుమానాల అనంతరం పోలీసులు దర్యాప్తు చేసి అది హత్యగా నిర్ధారించారని పేర్కొన్నారు. ఈ కేసు వెనుక ఎంతమంది ఉన్నా వారందరినీ గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గతంలో బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి జైళ్లకు పంపినారు అని అన్నారు.ప్రస్తుతం జరిగిన ఘటనలో కూడా రాజకీయ కోణాలను పూర్తిస్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.వెంకటేశం హత్య కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని దర్యాప్తు చేయాలని ఎస్పీ, డీఎస్పీ, సీఐలను కోరారు. ప్రత్యక్ష నిందితులతో పాటు తెరవెనుక ఉన్న వ్యక్తుల పాత్రను కూడా వెలికి తీయాలని అన్నారు. ఒక్క నిందితుడిని కూడా వదలకుండా దర్యాప్తు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఇక్కడ బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల కోసం పోరాటం ఆపం.. కేసులకు భయపడం

## -రైస్ మిల్లర్ల బకాయిలు వసూలు చేసే వరకు పోరాటం..
## - టిఆర్పి జిల్లా అధ్యక్షుడు దండు వినోద్

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :
రైతుల సమస్యలపై, రైస్ మిల్లర్ల సీఎంఆర్ బకాయిలపై తాను చేస్తున్న పోరాటాన్ని అడ్డుకునేందుకే తనపై కుట్ర చేసి కేసులో ఇరికించారని టిఆర్పి జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ ఆరోపించారు. సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టిఆర్పి వర్కింగ్ ప్రెసిడెంట్ దామ రజని కుమార్ యాదవ్ తో

టిఆర్పి జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ మాట్లాడుతూ 2024-25 వానాకాలం సీజన్‌కు సంబంధించి రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీఎంఆర్ బియ్యం బకాయిలను వెంటనే వసూలు చేయాలని తాను పలుమార్లు డిమాండ్ చేసినట్లు తెలిపారు. వీఆర్ఆర్ రైస్ మిల్లుకు సుమారు రూ.4 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని, బకాయిలు చెల్లించకపోతే ఆస్తులు జప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరినట్లు అన్నారు .

ఈ నేపథ్యంలో తనపై కుట్రకు తెరలేపారని, నీలం కురువయ్య అనే వ్యక్తిని ముందుకు తెచ్చి వ్యక్తిగత ఆరోపణలు చేయించారని ఆరోపించారు. తనను ఓ వాహనం వెంబడించిందని, అనంతరం సివిల్ డ్రెస్‌లో వచ్చిన వ్యక్తులు తాము పోలీసులమని చెప్పి తనను అదుపులోకి తీసుకున్నారని పేర్కొన్నారు.

తన ఇంట్లో రూ.50 వేల నగదు దొరికినట్లు కేసు నమోదు చేశారని, ఈ వ్యవహారంపై నిజానిజాలను న్యాయస్థానాలే తేల్చాల్సి ఉందన్నారు. తనను రిమాండ్‌కు పంపేందుకు కోర్టుకు తీసుకెళ్లగా బెయిల్




మంజూరై విడుదలైనట్లు తెలిపారు.

కేసులు పెట్టి భయపెట్టినా తాను వెనక్కి తగ్గబోనని,ప్రభుత్వానికి సీఎంఆర్ బకాయిలు చెల్లించే వరకు రైస్ మిల్లర్లపై పోరాటం కొనసాగిస్తానన్నారు. తనపై నమోదైన కేసు న్యాయస్థానాల పరిధిలో ఉన్నందున తదుపరి విషయాలను కోర్టులే నిర్ణయిస్తాయని తెలిపారు.ఇక్కడ కలికోట రేణుక. కొప్పుల వెంకటేష్. ముక్కెర గంగరాజు. కొంకటి శ్రీధర్. గడ్డి తిరుపతి. గరుడవేణి నరేష్ యాదవ్. గరుడవేని దేవరాజు. గుండేటి శేఖర్. వంగ సునీత. పరకాల రమేష్ చెట్టి పల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు



# శ్రీ వాణి స్కూల్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు

బలగం, టీవీ ఇల్లంతకుంట
ఇల్లంతకుంటలోని శ్రీ వాణి స్కూల్‌లో మంగళవారం పోచమ్మ బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు, వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. మహిళలు, విద్యార్థులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పాఠశాల ఆవరణలో బోనాల పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేలా కార్యక్రమాలను నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గణగోని శ్రీకాంత్ ప్రిన్సిపాల్ కొయ్యడ సత్యనారాయణ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయడమే పాఠశాల లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు శిల్ప, సుష్మ, మౌనిక, స్వర్ణ, రవళి,స్వప్న,రేణుక, బాబు కరుణ,శ్రీలత, శ్రీకాంత్, ఆకాంక్ష, ఇన్షిరా, ప్రతిభ,అనిత, రజిత, కరుణ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి చాటిన విద్యార్థులు

## ఎంపీయూపీఎస్ రాజన్నపేటలో కన్నుల పండుగ బోనాల వేడుకలు..

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట:
తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బోనాల వేడుకలను ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట MPUPS పాఠశాలలో మంగళవారం రోజున అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఉదయం నుండే పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. విద్యార్థినులు పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించిన బోనాలను తలపై ఎత్తుకుని గ్రామ వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో పోతురాజు వేషాలు వేసిన విద్యార్థులు పసుపు, కుంకుమతో శరీరానికి రంగులు పూసుకుని, చేతిలో పొడవైన కర్రలు పట్టి డప్పు చప్పుళ్లకు అనుగుణంగా నృత్యాలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. మహిళలు రంగురంగుల



చీరలతో, తలపై బోనాలు పెట్టుకుని "అమ్మ తల్లి" భక్తి పాటలు పాడుతూ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వేడుకలను తిలకించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కల్లూరి బాపు రెడ్డి ,ఉపసర్పంచ్ ఉడుగుల యాదగిరి హాజరయ్యారు. వారితో పాటు గ్రామ వార్డు మెంబర్లు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మంజుల మాజీ సర్పంచ్ ముక్క శంకర్ పాల్గొన్నారు.సర్పంచ్ మాట్లాడుతూ.. "ప్రభుత్వ పాఠశాలలో ఇలా సంస్కృతి, సంప్రదాయాలను నేర్పడం చాలా మంచి పని. ఇలాంటి కార్యక్రమాల వల్ల పిల్లల్లో మన తెలంగాణ సంస్కృతి పట్ల అవగాహన పెరుగుతుంది" అని అన్నారు. ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాళ్లపల్లి శ్రీధర్ అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు వేణుమాధవ్, వేణియ లక్ష్మి, వైలమ, అరుణ కుమారి విద్యార్థులతో కలిసి వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను పెంచిందని తల్లిదండ్రులు ప్రశంసించారు.

# కాంగోలో 'ఎబోలా' పంజా..



## 2,000 దాటిన మరణాలు!
## దేశ చరిత్రలోనే అత్యంత వేగంగా విస్తరిస్తున్న ప్రాణాంతక వైరస్

**బలగం టీవీ, హైదరాబాద్**

కాంగో ప్రజాస్వామ్య గణతంత్ర దేశంలో (DR Congo) ఎబోలా మహమ్మారి మారణహోమం సృష్టిస్తోంది. ఇప్పటివరకు నమోదు అయిన అధికారిక గణాంకాల ప్రకారం ఈ రికార్డు స్థాయి వ్యాప్తిలో 2,011 మంది ప్రాణాలు కోల్పోయినట్లు కాంగో ఆరోగ్య శాఖాధికారులు వెల్లడించారు. దేశ వ్యాప్తంగా నమోదు అయిన మొత్తం 4,381 ముమ్మర కేసుల్లో మరణాల రేటు (Case Fatality Rate) ఏకంగా 45.9 శాతానికి చేరినట్లు తెలిపారు.

గతంలో 2018-2020 మధ్య సంభవించిన ఎబోలా సవాలులో 2,300 మందికి పైగా మరణించగా, ప్రస్తుత ఉధృతి దానికి చేరువవుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

3 వారాల్లో రెట్టింపైన మరణాలు

మే 15న అధికారికంగా వెలుగులోకి వచ్చిన ఈ ఎబోలా వ్యాప్తి, అంతకంటే ముందే కొన్ని వారాల నుంచి విస్తరిస్తూ వచ్చింది. వ్యాధి తీవ్రత ఏ స్థాయిలో ఉందంటే.. మొదటి 1,000 మరణాలు సంభవించడానికి దాదాపు 9 వారాల సమయం పట్టగా, ఆ సంఖ్య రెట్టింపై 2,000 మార్కును చేరుకోవడానికి కేవలం 3 వారాల సమయమే పట్టింది. కాంగో చరిత్రలోనే ఇది 17వ ఎబోలా వ్యాప్తి కాగా, అత్యంత వేగంగా వ్యాపిస్తున్న అతిపెద్ద సంక్షోభంగా మారుతోందని గ్లోబల్ వ్యాక్సిన్ అలయన్స్ (GAVI) సీఈఓ సానియా నిష్తార్ వెల్లడించారు.

రహదారులు, సాయుధ తిరుగుబాట్లతో ఆటంకాలు

తూర్పు మరియు ఈశాన్య ప్రాంతాలలోని దాదాపు ఐదు ప్రావిన్సులలో వ్యాధి తీవ్రత అధికంగా ఉంది. అయితే ఈ ప్రాంతాలలో స్థానిక సాయుధ తిరుగుబాట్లు, అస్తవ్యస్తమైన రహదారులు, వేతనాల బకాయిలతో ఆరోగ్య సిబ్బంది చేపడుతున్న సమ్మెల కారణంగా వైద్య సేవలు అందించడం సవాలుగా మారింది. వ్యాధి బారిన పడిన బాధితులతో సంబంధంలో ఉన్నవారిని గుర్తించడంలో (కాంటాక్ట్ ట్రేసింగ్) విఫలమవుతుండటంతో వైరస్ వ్యాప్తి నియంత్రణ దాటిపోతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ఆందోళన వ్యక్తం చేసింది.

వ్యాక్సిన్ సామర్థ్యంపై పరిశోధనలు

ప్రస్తుతం విస్తరిస్తున్న అరుదైన 'బుండిబుగ్యో' (Bundibugyo) రకం ఎబోలా వైరస్‌కు ప్రత్యక్షంగా ఎటువంటి వ్యాక్సిన్ అందుబాటులో లేదు. అయితే సాధారణ 'జైర్' (Zaire) రకం ఎబోలా కోసం ఆమోదించబడిన 'ఎర్వెబో' (Ervebo) వ్యాక్సిన్ ఈ కొత్త రకంపై కూడా కొంతవరకు పనిచేస్తున్నట్లు జంతు ప్రయోగాల్లో ఆధారాలు లభించడంతో, డబ్ల్యూహెచ్ఓ నిపుణులు దీనిపై మానవ ప్రయోగాల (Human Trials) నిర్వహణకు మొగ్గు చూపుతున్నారు.

వ్యక్తిగత శరీర ద్రవాల (Bodily fluids) ద్వారా వ్యాపించే ఈ భయంకరమైన వైరస్ తీవ్ర జ్వరానికి, అంతర్గత రక్తస్రావానికి దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.




# ట్రంప్, మోడీలది మంచి అనుబంధం..

## రష్యా ఆంక్షల పంచాయితీ పరిష్కారం!
## అమెరికా శ్వేతసౌధం సలహాదారు పీటర్ నవార్రో వెల్లడి

**బలగం టీవీ, హైదరాబాద్**

రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు వ్యవహారంలో భారత్‌పై అమెరికా టారిఫ్‌ల (సుంకాలు) బెదిరింపుల వల్ల ఉత్పన్నమైన వివాదం త్వరలోనే సమసిపోతుందని శ్వేతసౌధం వ్యాపార సలహాదారు పీటర్ నవార్రో వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీల మధ్య అత్యంత సాన్నిహిత్యం, మంచి పని సంబంధాలు (వర్కింగ్ రిలేషన్స్) ఉన్నాయని.. ఈ సమస్యను వారిద్దరే స్వయంగా చర్చించి పరిష్కరించుకుంటారని స్పష్టం చేశారు.

టారిఫ్ బిల్లుతో మొదలైన వివాదం

ఉక్రెయిన్‌పై యుద్ధానికి నిధులు సమకూర్చుతోందనే నెపంతో, రష్యా నుంచి అత్యధికంగా చమురు కొనుగోలు చేస్తున్న తొలి ఐదు దేశాలపై 100 శాతం సుంకాలు విధిస్తూ నిర్ణయం తీసుకునే అధికారాన్ని అధ్యక్షుడికి కల్పిస్తూ అమెరికా సెనెట్ ఇటీవల ఒక బిల్లును ఆమోదించింది. ఈ నేపథ్యంలో శ్వేతసౌధంలో విలేకరులతో మాట్లాడిన నవార్రో భారత్-రష్యాల చమురు వ్యాపారాన్ని ప్రస్తావించారు.

రష్యా చమురు వ్యాపారంపై వ్యాఖ్యలు

2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభం కావడానికి ముందు భారత్, రష్యాతో ఎలాంటి చమురు వ్యాపారం చేయలేదని, కానీ యుద్ధం మొదలైన తర్వాత రష్యా నుంచి భారీగా చమురు దిగుమతి చేసుకుని, శుద్ధి చేసిన ఉత్పత్తులను విక్రయించడం ద్వారా రష్యా యుద్ధ యంత్రాంగానికి నిధులందేలా చేసిందని నవార్రో ఆరోపించారు.

అయితే, ఇటీవల తాను 'ది ఫైనాన్షియల్ టైమ్స్'లో రాసిన వ్యాసం (Op-Ed) ప్రభావంతో భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులను తగ్గించుకునేలా కొంతవరకు ఒత్తిడి తీసుకురాగలిగానని ఆయన పేర్కొన్నారు.

అగ్రనేతలే చూసుకుంటారు!

రష్యా చమురు ఆంక్షల వ్యవహారంలో ఇరు దేశాల మధ్య ఉన్న విభేదాలు ఇప్పటికే సర్దుమణిగాయని వ్యాఖ్యానించిన నవార్రో.. "అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీల మధ్య సుదృఢమైన సంబంధాలు ఉన్నాయి. ఈ సుంకాలా వివాదాన్ని వారిద్దరూ మాట్లాడి పరిష్కరించుకుంటారు. వారి మధ్య జోక్యం చేసుకోవాల్సిన అవసరం నాకు లేదు" అని పేర్కొన్నారు.

# ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణుల విరుచుకుపాటు..

## 10 మంది మృతి!
## ఉక్రెయిన్‌పై దాడికి రష్యాకు ఉత్తర కొరియా కొత్త క్షిపణులు, దళాల సాయం

**బలగం టీవీ, హైదరాబాద్**

ఉక్రెయిన్ నగరాలపై రష్యా క్షిపణులు, డ్రోన్లు, గ్లైడ్ బాంబులతో మంగళవారం విరుచుకుపడింది. ఈ దాడిలో కనీసం 10 మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. నాలుగు ఏళ్లకు పైగా సాగుతున్న ఈ యుద్ధంలో మాస్కోకు ఉత్తర కొరియా నుంచి కొత్త సైనిక సాయం అందుతోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ ఆరోపించారు.

ఆగ్నేయ నగరమైన జపోరిజ్జియాపై రష్యా రాత్రివేళ జరిపిన దాడిలో ఉత్తర కొరియా సరఫరా చేసిన బాలిస్టిక్ క్షిపణులను ఉపయోగించారని జెలెన్స్కీ వెల్లడించారు. ఈ దాడిలో అక్కడి ఉక్కు కర్మాగారానికి చెందిన ఏడుగురు ఉద్యోగులు మృతి చెందగా, 21 మంది గాయపడ్డారు. మధ్య దినిప్రోపెట్రోవ్స్క్ ప్రాంతంలో రష్యన్ డ్రోన్లు, ఫిరంగి దాడుల్లో 15 ఏళ్ల బాలుడు సహా మరో ముగ్గురు పౌరులు మరణించారు.

రష్యాకు సహాయంగా ఉత్తర కొరియా దళాలు

బాలిస్టిక్ క్షిపణులను అందించడమే కాకుండా, రష్యాకు మరిన్ని సైనిక దళాలను పంపేందుకు ఉత్తర కొరియా సిద్ధమవుతోందని జెలెన్స్కీ తెలిపారు. 2024లో రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ల మధ్య కుదిరిన వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం ప్రకారం కిమ్ ఇప్పటికే వేలాది మంది సైనికులను, భారీగా ఆయుధాలను రష్యాకు పంపారు. యుద్ధభూమిలో సంపాదించే ఈ అనుభవం ముమ్ముందు తమ ప్రాంతంలోని ఇతర దేశాలకు ముప్పుగా మారుతుందని జెలెన్స్కీ ఆందోళన వ్యక్తం చేశారు.

యుద్ధాన్ని ఉధృతం చేసేందుకు మాస్కో యత్నం



ఉక్రెయిన్ వద్ద గల 'ప్యాట్రియాట్' ఎయిర్ డిఫెన్స్ నిరోధకాల కొరతను ఆసరాగా చేసుకుని, రష్యా బాలిస్టిక్ క్షిపణుల ఉత్పత్తిని పెంచుతోందని ఉక్రెయిన్ తెలిపింది. 1,250 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న సరిహద్దుల్లో కొత్త దాడి కోసం మరిన్ని దళాలను సమీకరించేందుకు సిద్ధమవుతోందని పేర్కొంది. "రష్యా తీసుకుంటున్న ప్రతి అడుగు.. మాస్కో శాంతి కోసం కాకుండా, యుద్ధాన్ని మరింత ఉధృతం చేసేందుకే సిద్ధమవుతోందని చూపుతోంది" అని జెలెన్స్కీ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు.

చిన్నారుల ఆసుపత్రి ప్రాంగణంలో దాడి

రాజధాని కీవ్‌లోని ఒక చిన్నారుల ఆసుపత్రి ప్రాంగణంలో రష్యా క్షిపణి పడటంతో పెద్ద ఎత్తున గుంతలు పడి, అద్దాలు ధ్వంసమయ్యాయి. దాడి సమయంలో చిన్నారులు, వైద్య సిబ్బంది బాంబ్ షెల్టర్లలో ఉండటంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అత్యవసర సేవల విభాగం తెలిపింది. మరో ప్రాంతంలో ఒక గోదాములో భారీగా మంటలు చెలరేగాయి.

రష్యా ఆయిల్ రిఫైనరీపై ఉక్రెయిన్ ప్రతీకారం

మరోవైపు రష్యాలోని 14 ప్రాంతాలు, క్రిమియాలపైకి వచ్చిన దాదాపు 400 ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చివేసినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. అయితే రష్యాలోని ఒరెన్‌బర్గ్ ప్రాంతంలో ఉన్న 'ఓర్స్క్' ఆయిల్ రిఫైనరీపై ఉక్రెయిన్ దళాలు డ్రోన్ దాడి చేసి మంటలు వ్యాపించేలా చేశాయి. ఏటా 4.4 కోట్ల బారెళ్ల ముడి చమురును శుద్ధి చేసే ఈ రిఫైనరీ దెబ్బతినడం రష్యాకు గట్టి ఎదురుదెబ్బగా భావిస్తున్నారు.



# శాకాంబరీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన ఉజ్జయిని మహంకాళి..

## - మహిళల ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో ఆలయానికి చేరుకున్న బోనాల ఉత్సవ అమ్మవార్లు..

**బలగం టీవీ, వేములవాడ:**



ఆషాఢ మాసం పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగ కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు ఉదయం అమ్మవార్లక వేద పండితులచే ప్రత్యేక పూజలు,అభిషేకాల నిర్వహించారు.అనంతరంమహిళల ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో బోనాల ఉత్సవ అమ్మవార్లను ఉజ్జయిని మహంకాళి ఆలయానికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు,భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారి నామస్మరణతో ర్యాలీగా ఆలయానికి చేరుకోవడంతో పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.డప్పుచప్పుళ్లు,మంగళ వాయిద్యాలు భక్తుల జయజయధ్వానాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. శాకాంబరీ అవతారంలో అమ్మవార్ల దర్శనం

ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం శ్రీ ఉజ్జయిని మహంకాళి,శ్రీ ప్రత్యంగిరా,శ్రీ భగలాముఖి అమ్మవార్లను శాకాంబరీ అవతారంలో సర్వాంగ సుందరంగా అలంకరించారు.వివిధ రకాల కూరగాయలు,ఆకుకూరలు,పండ్లు తదితరాలతో అమ్మవార్లను విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.శాకాంబరీ అవతారంలో కొలువుదీరిన ముగ్గురు అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.శాకాంబరీ దేవి అన్నదాతలకు,పాడిపంటలకు ప్రతీకగా భావించబడుతుండటంతో రైతులు,మహిళలు,భక్తులు అమ్మవారిని దర్శించుకుని సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.

అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్,సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.భక్తుల రాకతో ఉజ్జయిని మహంకాళి ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు,భక్తులు,పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మపల్లి ప్రాజెక్టు వద్ద మూలవాగును పరిశీలించిన ప్రభుత్వ విప్..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

వట్టిమల్ల గ్రామంలో తెగిపోయిన రహదారిని పరిశీలించి, తక్షణ మరమ్మతులకు ఆదేశాలు

వట్టిమల్ల గ్రామంలోని మూలవాగును రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తెగిపోయిన రహదారిని కూడా ఆయన పరిశీలించారు. రహదారి దెబ్బతినడంతో గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

రహదారి మరమ్మతు పనులను వెంటనే చేపట్టి, ప్రజలకు రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

అనంతరం నిమ్మపల్లి ప్రాజెక్టు వద్ద గంగమ్మ తల్లికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# నేడు అరుదైన సంపూర్ణ సూర్యగ్రహణం

## భారత్‌లో కనిపించదు.. 55 దేశాల్లో సంపూర్ణంగా, పాక్షికంగా దర్శనం

బలగం టీవీ, హైదరాబాద్

ఈ నెల 12న అరుదైన సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడనుంది. ఈ ఖగోళ అద్భుతాన్ని సంపూర్ణంగా లేదా పాక్షికంగా వీక్షించేందుకు పలు దేశాలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. భారత్‌లో ఈ సూర్యగ్రహణం కనిపించదు. అయితే ప్రపంచవ్యాప్తంగా 55 దేశాల్లో వివిధ దశల్లో దర్శనమివ్వనుంది.

సూర్యుడు, చంద్రుడు, భూమి ఒకే సరళరేఖపైకి వచ్చినప్పుడు చంద్రుడు సూర్యుడికి, భూమికి మధ్యగా రావడం వల్ల భూమిపై చంద్రుడి నీడ పడుతుంది. ఈ క్రమంలో సూర్యుడి కాంతిని చంద్రుడు కొంతమేరకు లేదా పూర్తిగా అడ్డుకోవడాన్ని సూర్యగ్రహణంగా పేర్కొంటారు. చంద్రుడు సూర్యుడిని పూర్తిగా కప్పివేసినప్పుడు సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడుతుంది. ఈ అరుదైన ఖగోళ దృశ్యం 1999 తర్వాత తొలిసారిగా ఐరోపా ప్రధాన భూభాగంలోని పలు ప్రాంతాల్లో కనిపించనుంది. దీంతో ఖగోళ శాస్త్రవేత్తలు, ఔత్సాహికులు ఈ గ్రహణాన్ని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# నాలుగేళ్లకు పైగా రష్యా జైలులో ఉన్న మాజీ అమెరికా మెరైన్ విడుదల

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో మానవతా దృక్పథంతో విడుదల

వాషింగ్టన్, ఆగస్టు 11 (ఏపీ): వివాదాస్పద ఆరోపణలపై నాలుగేళ్లకు పైగా రష్యాలో జైలు శిక్ష అనుభవిస్తున్న అమెరికా మాజీ మెరైన్ రాబర్ట్ గిల్మన్ విడుదలయ్యారు. జైలులో తీవ్ర వేధింపులకు గురైన ఆయన ఆరోగ్యం విషమంగా మారడంతో ప్రాణాపాయ పరిస్థితికి చేరుకున్నారని ఆయన విడుదల కోసం పనిచేస్తున్న సంస్థ వెల్లడించింది.

గిల్మన్‌ను వైద్య పరీక్షలు, చికిత్స కోసం టెక్సాస్‌లోని అమెరికా సైనిక ఆస్పత్రికి తరలిస్తున్నట్లు గ్లోబల్ రీచ్ సంస్థ చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ ఎరిక్ లెబ్సన్ తెలిపారు. అక్కడ ఆయనకు వైద్య, మానసిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. గిల్మన్ కుటుంబ సభ్యులు ఇప్పటికే టెక్సాస్‌కు చేరుకున్నారని, రష్యాలోని ఆస్పత్రిలో ఆయనను కలిసేందుకు వెళ్లిన ఆయన తల్లి కూడా వారితో ఉన్నారని తెలిపారు.

రైలు నుంచి దింపిన తర్వాత అరెస్టు

32 ఏళ్ల గిల్మన్ 2022లో రైలులో ప్రయాణిస్తున్న సమయంలో గొడవకు కారణమయ్యారనే ఆరోపణలతో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీసు అధికారిపై దాడి చేసినట్లు కేసు నమోదు చేసి, 2022లో మూడున్నరేళ్ల జైలు శిక్ష విధించారు.

ఆ తర్వాత జైలు తనిఖీ సమయంలో అధికారిపై దాడి చేయడం, దర్యాప్తు అధికారిని కొట్టడం, గార్డుపై దాడి చేయడం వంటి ఆరోపణలపై ఆయనపై మరిన్ని కేసులు నమోదయ్యాయి. 2024 అక్టోబరులో ఆయనకు ఎనిమిదేళ్ల ఒక నెల జైలు శిక్ష విధించారు. గతేడాది జైలు సిబ్బందిపై దాడి చేసినట్లు తేలడంతో శిక్షను పదేళ్లకు పొడిగించారు.

47 రోజుల పాటు స్పృహలేని స్థితిలో..

జైలులో ఎదుర్కొన్న వేధింపుల కారణంగా గిల్మన్ 47 రోజుల పాటు తీవ్ర మానసిక స్థితిలో ఉన్నారని లెబ్సన్ తెలిపారు. అనంతరం ఆయనను జైలు నుంచి పౌర ఆస్పత్రికి తరలించగా, ఫీడింగ్ ట్యూబ్ అమర్చి మంచానికే చేతులకు బేడీలు వేసి ఉంచారని చెప్పారు.

గిల్మన్ ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా, ప్రాణాపాయ స్థితిలో ఉందని ఆస్పత్రి నివేదికలు వెల్లడించడంతో అమెరికా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ నేపథ్యంలో రష్యా అధికారులు మానవతా దృక్పథంతో ఏకపక్షంగా ఆయనను విడుదల చేసినట్లు తెలిపారు.

విడుదలకు అమెరికా సెనేటర్ విజ్ఞప్తి



మసాచుసెట్స్‌కు చెందిన గిల్మన్‌ను విడుదల చేసేందుకు రష్యా, అమెరికా ప్రభుత్వాలు కలిసి పనిచేయాలని అమెరికా సెనేటర్ ఎడ్వర్డ్ మార్కీ గతంలో విజ్ఞప్తి చేశారు. ఇటీవల అమెరికా-రష్యా మధ్య జరిగిన పలు కీలక ఖైదీల మార్పిడి ఒప్పందాల అనంతరం కూడా రష్యా అదుపులో ఉన్న కనీసం ఎనిమిది మంది అమెరికన్లలో గిల్మన్ ఒకరని సమాచారం.

## సౌరవ్ గంగూలీ ఆయన భార్యకు హత్య బెదిరింపులు!

### ఠాకూర్‌పుకూర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన సౌరవ్ గంగూలీ.. రంగంలోకి దిగిన పోలీసులు



**బలగం టీవీ, హైదరాబాద్**

భారత క్రికెట్ జట్టు మాజీ సారథి, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీకి, ఆయన భార్య డోనా గంగూలీకి గుర్తుతెలియని వ్యక్తుల నుంచి తీవ్రస్థాయిలో బెదిరింపు లేఖలు రావడం కలకలం రేపుతోంది. తనను, తన భార్యను చంపేస్తామంటూ లేఖల్లో బెదిరించడంతో గంగూలీ కోల్‌కతా పోలీసులను ఆశ్రయించారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

గత ఆరు నెలలుగా బెదిరింపులు

ప్రస్తుతం బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (సీఏబీ) అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న గంగూలీ కార్యాలయానికి గత ఆరు నెలలుగా ఇటువంటి లేఖలు వస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రారంభంలో వీటిని అంత తీవ్రంగా పరిగణించలేదు. కానీ తాజాగా సోమవారం రోజున గంగూలీ ఆఫీస్‌కు మరిన్ని లేఖలు రావడంతో ఆయన మేనేజర్ దక్షిణ కోల్‌కతాలోని ఠాకూర్‌పుకూర్ పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

సోమవారం అందిన లేఖల్లో గంగూలీతో పాటు ఆయన భార్య డోనా గంగూలీని హత్య చేస్తామని, ఆయనకు అత్యంత ఆప్తులైన వారికి హాని తలపెడతామని స్పష్టంగా బెదిరించినట్లు పోలీసులు తెలిపారు.

రంగంలోకి దిగిన పోలీసులు

బాధితుల నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. ఆ లేఖల్లో ఉన్న వివరాలను లోతుగా పరిశీలిస్తూ.. ఈ లేఖలు ఎవరు పంపారు? దీని వెనుక ఉన్న ముఠా లేదా వ్యక్తి ఎవరు? అసలు మోటివ్ (లక్ష్యం) ఏంటనే కోణంలో దర్యాప్తు అధికారుల బృందం విచారణ చేపడుతోంది.



## సెలెక్టర్లు పిలిస్తే.. ఆడేందుకు రెడీ!

### టీమిండియా పునరాగమనంపై వెటరన్ పేసర్ భువనేశ్వర్ కుమార్ వ్యాఖ్యలు

**బలగం టీవీ, హైదరాబాద్**

భారత జట్టులోకి తిరిగి వచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని వెటరన్ సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ స్పష్టం చేశారు. జాతీయ సెలెక్టర్లు ఎంపిక చేస్తే టీమిండియాకు ఆడేందుకు తనకెలాంటి అభ్యంతరం లేదని వ్యాఖ్యానించారు. అయితే రీఎంట్రీ కోసమే ప్రత్యేకంగా ప్రయత్నాలు చేయడం లేదని, ప్రస్తుతం ఆటను ఆస్వాదించడంపైనే దృష్టి పెట్టానని ఆయన తెలిపారు.

నవంబర్ 2022లో చివరిసారిగా భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన భువీ, గడిచిన నాలుగేళ్లుగా జాతీయ జట్టుకు దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో 2027లో దక్షిణాఫ్రికా వేదికగా జరగనున్న వన్డే ప్రపంచకప్‌కు భువనేశ్వర్‌ను ఎంపిక చేయాలని పలువురు మాజీ క్రికెటర్లు డిమాండ్ చేస్తున్నారు.

సౌతాఫ్రికా పిచ్‌లకు భువీ అనుభవం అవసరం

దక్షిణాఫ్రికాలోని పిచ్ కండిషన్స్‌కు భువనేశ్వర్ బౌలింగ్ శైలి సరిగ్గా సరిపోతుందని, ఆయనకున్న సుదీర్ఘ అనుభవం భారత్‌కు ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గత రెండు ఐపీఎల్ సీజన్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) తరఫున మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనతో భువీ మెరిశారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో 14 మ్యాచ్‌ల్లో 17 వికెట్లు పడగొట్టగా, 2026 సీజన్‌లో 16 మ్యాచ్‌ల్లో 28 వికెట్లు తీసి అత్యుత్తమ ఫామ్‌ను కనబరిచారు. జాతీయ జట్టులోని ప్రధాన పేసర్లు తరచూ గాయాల బారిన పడుతుండటంతో భువనేశ్వర్ రీఎంట్రీపై డిమాండ్ ఊపందుకుంది.

నిర్ణయం సెలెక్టర్లదే..

తన ఎంపికపై భువనేశ్వర్ కుమార్ స్పందిస్తూ— "సెలెక్టర్ల నుంచి పిలుపు వస్తే ఆడటానికి నేను సిద్ధం. కానీ నా పని మైదానంలోకి దిగి క్రికెట్ ఆడటం మాత్రమే. యూపీ టీ20 లీగ్‌లోనూ అదే ఉద్దేశంతో బరిలోకి దిగుతున్నా. భారత జట్టుకు ఎంపికవ్వాలనో లేదా ఎవరైనా ఏదో అన్నారనో నేను ఆడటం లేదు. నా సిద్ధతను నిరూపించుకోవాల్సింది నేను కాదు, రీఎంట్రీపై తుది నిర్ణయం తీసుకోవాల్సింది సెలెక్టర్లే" అని స్పష్టం చేశారు. 36 ఏళ్ల భువనేశ్వర్, ఈ నెల 14 నుంచి ప్రారంభం కానున్న యూపీ టీ20 లీగ్‌లో లక్నో ఫాల్కన్స్ జట్టుకు సారథ్యం వహించనున్నారు.

ఫిట్‌నెసే అసలు సవాలు: ఆకాశ్ చోప్రా

భువీ రీఎంట్రీపై మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా స్పందిస్తూ.. ఆయన వయసు పెద్ద సమస్య కాదని, వర్క్‌లోడ్ మరియు ఫిట్‌నెస్ మాత్రమే ప్రధాన అంశాలని పేర్కొన్నారు. "భువనేశ్వర్ మళ్లీ టీమిండియాలో చూడాలని ఉంది. కానీ ఆయన రంజీ ట్రోఫీ వంటి సుదీర్ఘ ఫార్మాట్ దేశవాళీ టోర్నీలు ఆడటం లేదు. వన్డేల్లో 10 ఓవర్లు బౌలింగ్ చేస్తూ 50 ఓవర్లు ఫీల్డింగ్‌లో



## 'ప్రస్తుతానికి నేనే వన్డే కెప్టెన్‌ను!'

### బాబర్ అజామ్ ఆల్-ఫార్మాట్ కెప్టెన్సీ ప్రచారంపై షాహీన్ అఫ్రిది ఆసక్తికర వ్యాఖ్యలు

**బలగం టీవీ, హైదరాబాద్**

పాకిస్థాన్ వన్డే జట్టు నాయకత్వంపై సాగుతున్న తీవ్ర ఊహాగానాలపై ఆ జట్టు నాయకుడు, స్టార్ పేసర్ షాహీన్ షా అఫ్రిది స్పందించారు. 2027 వన్డే ప్రపంచకప్ వరకు మీరే కెప్టెన్‌గా కొనసాగుతారా? అని ప్రశ్నించగా.. ఒక చిన్న నవ్వు నవ్వి, "ప్రస్తుతానికి మాత్రం నేనే వన్డే కెప్టెన్‌ను" అని వ్యాఖ్యానించారు.

గత ఏడాది వన్డే కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన అఫ్రిది, తన స్థానం భద్రతపై వస్తున్న వార్తలను తోసిపుచ్చకుండానే పరిస్థితులపై స్పష్టమైన సూచన ఇచ్చారు.

బాబర్‌కు ఆల్-ఫార్మాట్ సారథ్యం?

వెస్టిండీస్‌తో జరిగిన టెస్టు సిరీస్‌ను బాబర్ అజామ్ నాయకత్వంలో పాకిస్థాన్ సమం చేయడంతో, అతనికి మళ్లీ అన్ని ఫార్మాట్ల కెప్టెన్సీ (ఆల్-ఫార్మాట్ కెప్టెన్సీ) అప్పగిస్తారనే ప్రచారం జోరందుకుంది. వెస్టిండీస్, ఇంగ్లాండ్ పర్యటనల్లో జట్టును చక్కగా నడిపిస్తే బాబర్‌ను మూడూ ఫార్మాట్లలో సారథిగా నియమిస్తామని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) హామీ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. మాజీ క్రికెటర్ బాసిత్ అలీ సహా పలువురు ప్రముఖులు 2027 వన్డే ప్రపంచకప్‌లో బాబర్ అజామే జట్టును నడిపిస్తాడని అభిప్రాయపడుతున్నారు.

లక్ష్యం.. 2027 వన్డే ప్రపంచకప్

కెప్టెన్సీ వివాదాలపై ఎక్కువ దృష్టి పెట్టని అఫ్రిది, జాతీయ ఛాంపియన్స్ కప్ టోర్నీ ద్వారా 2027 ప్రపంచకప్ కోసం బలమైన జట్టును తయారు చేయడంపై దృష్టి సారించారు.

"ప్రపంచకప్ సమయానికి ఆటగాళ్లు గాయపడటం మనం తరచూ చూస్తుంటాం. ఈ టోర్నమెంట్ వల్ల మనకు మంచి బెంచ్ స్ట్రెంత్ లభిస్తుంది. ఆటగాళ్లు గాయపడినా ప్రత్యామ్నాయ ఆటగాళ్లు సిద్ధంగా ఉంటారు. మైదానంలో ప్రదర్శనలతో పాటు ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను కూడా పరిగణనలోకి తీసుకుని ప్రపంచకప్‌కు ప్రణాళికలు రచిస్తాం" అని షాహీన్ అఫ్రిది వెల్లడించారు.

అస్థిరత్వమే పెద్ద సమస్య!

పిఎస్ఎల్ (PSL) లో లాహోర్ ఖలందర్స్ జట్టుకు వరుసగా మూడు టైటిళ్లు అందించిన అఫ్రిది, పీసీబీలో వెంటవెంటనే మారే నాయకత్వ నిర్ణయాలపై అవగాహనతోనే 'ప్రస్తుతానికి' అనే పదాన్ని వాడినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. వరల్డ్ కప్ కోసం సుదీర్ఘ ప్రణాళికలు అవసరమైన సమయంలో, పీసీబీ మళ్లీ మళ్లీ కెప్టెన్లను మార్చడం పాకిస్థాన్ క్రికెట్ స్థిరత్వాన్ని దెబ్బతీస్తుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది.

## ఢిల్లీ వేదికగా భారత్-అఫ్గాన్ టి20 సిరీస్!

### సెప్టెంబర్ 13 నుంచి మ్యాచ్‌లు.. ఖరారు చేసిన అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు

**బలగం టీవీ, హైదరాబాద్**

టీమిండియాతో జరగబోయే మూడు మ్యాచ్‌ల టి20 (T20I) సిరీస్ తేదీలు, వేదికను అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు (ACB) అధికారికంగా ధ్రువీకరించింది. సెప్టెంబర్ 13, 15, 17 తేదీల్లో న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఈ సిరీస్ జరగనుందని ప్రకటించింది. ద్వైపాక్షిక సిరీస్‌లో భారత్‌కు అఫ్గానిస్థాన్ ఆతిథ్యమివ్వడం చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం.

బిసిసిఐతో ఒప్పందం పూర్తి

ఈ పర్యటనకు సంబంధించి తమ కమర్షియల్ పార్టనర్లకు పంపిన లేఖలో అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు సీఈఓ నసీబ్ ఖాన్ వివరాలు వెల్లడించారు. "భారత్‌తో జరిగే టి20 సిరీస్ తేదీలు, వేదికలపై బిసిసిఐ (BCCI)తో ఒప్పందం పూర్తయింది. అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది. బ్రాడ్‌కాస్టర్లు, మీడియా పార్టనర్లు తమ ముందస్తు ఏర్పాట్లను ప్రారంభించవచ్చు" అని ఆయన పేర్కొన్నారు.

బాంగ్లాదేశ్ పర్యటనపై నీలినీడలు

ఈ సిరీస్ ఖరారు కావడంతో భారత్ ప్రతిపాదిత బాంగ్లాదేశ్ పర్యటన రద్దయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 1 నుంచి 13 వరకు భారత్, బాంగ్లాదేశ్‌ల మధ్య 6 మ్యాచ్‌ల పరిమిత ఓవర్ల (వైట్ బాల్) సిరీస్ జరగాల్సి ఉంది. అయితే, సెప్టెంబర్ 13న బాంగ్లాదేశ్‌తో చివరి టి20 ఉన్న రోజే ఢిల్లీలో అఫ్గానిస్థాన్‌తో తొలి టి20 మ్యాచ్ నమోదై ఉండటంతో రెండు సిరీస్‌లు ఒకే సమయంలో సాధ్యపడవు. దీంతో బాంగ్లాదేశ్ పర్యటన వాయిదా పడటం లేదా రద్దవ్వడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది.





## పూణేలో జూనియర్ మహిళల జాతీయ హాకీ సమరం!

### 30 జట్లతో నేటి నుంచి 16వ హాకీ ఇండియా ఛాంపియన్‌షిప్ ప్రారంభం

**బలగం టీవీ, హైదరాబాద్**

16వ హాకీ ఇండియా జూనియర్ మహిళల జాతీయ ఛాంపియన్‌షిప్–2026 బుధవారం నుంచి మహారాష్ట్రలోని పూణే వేదికగా అట్టహాసంగా ప్రారంభం కానుంది. ఆగస్టు 23 వరకు జరగనున్న ఈ టోర్నీలో దేశవ్యాప్తంగా మొత్తం 30 జట్లు పాల్గొంటున్నాయి. జాతీయ టైటిల్ సాధించడంతో పాటు తదుపరి డివిజన్లకు ప్రమోషన్, డిమోషన్ల కోసం ఈ జట్లు పోటీపడనున్నాయి.

యావత్ టోర్నమెంట్‌ను డివిజన్ 'ఎ', డివిజన్ 'బి', డివిజన్ 'సి' అని మూడు విభాగాల కింద వర్గీకరించి లీగ్ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు.

డివిజన్-ఎ పోటీలు.. క్వార్టర్స్ రేసు!

డివిజన్ 'ఎ' విభాగంలో మొత్తం 12 జట్లను 4 పూల్‌గా విభజించారు.

పూల్-ఎ: జార్ఖండ్, పంజాబ్, చండీగఢ్
పూల్-బి: హర్యానా, ఒడిశా, బెంగాల్
పూల్-సి: ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్
పూల్-డి: ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్




ఈ లీగ్ మ్యాచ్‌లు ఆగస్టు 16న ప్రారంభమవుతాయి. ప్రతి పూల్ నుంచి తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు ఆగస్టు 20న జరిగే క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. ఆగస్టు 21న సెమీఫైనల్స్, ఆగస్టు 23న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ విభాగంలో 11, 12 స్థానాల్లో నిలిచే జట్లు వచ్చే సీజన్‌కు డివిజన్ 'బి'కి దిగజారుతాయి (రీలేగేషన్).

తెలుగు రాష్ట్రాల జట్ల వివరాలు

డివిజన్-బి (10 జట్లు): పూల్-ఎ లో ఆంధ్రప్రదేశ్, అస్సాం, ఢిల్లీ, కేరళ, మిజోరం జట్లు ఉన్నాయి. (పూల్-బి లో కర్ణాటక, ఉత్తరాఖండ్, తమిళనాడు, బిహార్, గోవా ఉన్నాయి). ఇందులో తొలి రెండు స్థానాలు సాధించిన జట్లు డివిజన్ 'ఎ'కి అర్హత సాధిస్తాయి.

డివిజన్-సి (8 జట్లు): పూల్-బి లో తెలంగాణ, పుదుచ్చేరి, గుజరాత్, జమ్మూ & కాశ్మీర్ జట్లు పోటీపడనున్నాయి. (పూల్-ఎ లో అరుణాచల్, దాద్రా & నాగర్ హవేలీ, రాజస్థాన్, త్రిపుర ఉన్నాయి). ఈ విభాగంలో మొదటి రెండు స్థానాల్లో నిలిచే జట్లు డివిజన్ 'బి'కి ప్రమోషన్ పొందుతాయి.

యువ ప్రతిభకు గొప్ప వేదిక: దిలీప్ తిర్కీ

మూడు డివిజన్ల రూపంలో టోర్నమెంట్ నిర్వహించడం వల్ల దేశంలోని ప్రతిభావంతులైన యువ క్రీడాకారిణులకు తమ నైపుణ్యాన్ని నిరూపించుకోవడానికి అద్భుతమైన అవకాశం లభిస్తుందని, డొమెస్టిక్ హాకీ వ్యవస్థను ఇది మరింత బలోపేతం చేస్తుందని హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ తిర్కీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## కోహ్లీ ఉంటే ఆటగాళ్లలో మరింత జోష్

### విరాట్‌పై మాజీ ఫీల్డింగ్ కోచ్ టీ. దిలీప్ ప్రశంసలు

**బలగం టీవీ, హైదరాబాద్**

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై మాజీ ఫీల్డింగ్ కోచ్ టీ. దిలీప్ ప్రశంసల జల్లు కురిపించారు. జట్టులో విరాట్ కోహ్లీ ఉంటే మిగతా ఆటగాళ్లలోనూ ప్రత్యేకమైన ఉత్సాహం కనిపిస్తుందని అన్నారు. సహచర ఆటగాళ్లపై కోహ్లీ ప్రభావం ఎంతో తీవ్రంగా ఉంటుందని, అతని ఆటతీరును చూసి చుట్టూ ఉన్న ఆటగాళ్లు కూడా మైదానంలో మరింత శ్రమిస్తారని పేర్కొన్నారు.

టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా దాదాపు ఐదేళ్లపాటు సేవలందించిన టీ. దిలీప్ ఇటీవల ఆ బాధ్యతల నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. 2021లో విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా ఉన్న సమయంలో ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన దిలీప్.. ఇంగ్లండ్ పర్యటన అనంతరం తన కాంట్రాక్ట్ పొడిగించకపోవడంతో ఆ బాధ్యతల నుంచి వైదొలిగారు.

తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడిన టీ. దిలీప్.. విరాట్ కోహ్లీ ఆటతీరుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మ్యాచ్‌లో ఆడుతున్నా, శిక్షణలో పాల్గొంటున్నా కోహ్లీ ఒకే స్థాయిలో తీవ్రతను ప్రదర్శిస్తారని తెలిపారు. ప్రాక్టీస్ సెషన్లలోనూ డైవ్ చేస్తూ బంతులను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తారని చెప్పారు.కోహ్లీ ఇంటెన్సిటీ విషయంలో ఎలాంటి రాజీ పడరని దిలీప్ పేర్కొన్నారు. బ్యాటర్‌గా ఎంత చురుగ్గా ఉంటాడో.. కవర్, షార్ట్ మిడ్‌వికెట్ వంటి స్థానాల్లో ఫీల్డింగ్ చేసేటప్పుడు కూడా అంతే దూకుడుగా ఉంటాడని అన్నారు. ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లోనూ అతను డైవ్ చేస్తూ అద్భుతంగా ఫీల్డింగ్ చేశాడని గుర్తుచేశారు.కెరీర్ చివరి దశలో ఉన్నప్పటికీ డెత్ ఓవర్లలోనూ మైదానం చుట్టూ పరుగెత్తేందుకు కోహ్లీ వెనుకాడడని దిలీప్ అన్నారు. సర్కిల్ బయట ఫీల్డింగ్ విస్తరించినప్పుడు పరుగెత్తే తొలి ఆటగాడు అతనేనని తెలిపారు. బంతి తనకు దగ్గరగా ఉన్నప్పుడే కాకుండా దూరంగా ఉన్నప్పటికీ కోహ్లీ నిరంతరం స్పందిస్తూ ఉంటాడన్నారు.జట్టు కోసం కోహ్లీ చూపించే నిబద్ధత, ఆటతీరు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని దిలీప్ తెలిపారు. ప్రాక్టీస్ సెషన్లు, మ్యాచ్‌ల్లోనూ అతని ఉద్దేశం, తీవ్రత ఒకేలా ఉంటాయని చెప్పారు.

## ఐపీఎల్ క్రికెటర్ అభిషేక్ పోరెల్ అరెస్ట్!

### కోల్‌కతా హైకోర్టు ఆదేశాలతో చర్యలు చేపట్టిన బెంగాల్ పోలీసులు

**బలగం టీవీ, హైదరాబాద్**

ఢిల్లీ క్యాపిటల్స్, బెంగాల్ రంజీ క్రికెటర్ అభిషేక్ పోరెల్‌ను లైంగిక వేధింపుల కేసులో పోలీసులు అరెస్ట్ చేశారు. డమ్‌డమ్ ప్రాంతంలోని 'ఎమామీ సిటీ' నివాస ప్రాంగణంలో మంగళవారం పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారని హుగ్లీ రూరల్ పోలీస్ సూపరింటెండెంట్ కున్వర్ భూషణ్ సింగ్ ధృవీకరించారు.అభిషేక్ పోరెల్‌ను ఆలస్యం చేయకుండా వెంటనే అరెస్ట్ చేయాలని కలకత్తా హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన కొన్ని వారాల వ్యవధిలోనే ఈ పరిణామం చోటుచేసుకుంది.

కేసు నేపథ్యం ఇదిలా..

ఓ వైద్య విద్యార్థిని గత జూన్ నెలలో హుగ్లీ జిల్లాలోని మోగ్రా పోలీస్ స్టేషన్‌లో పోరెల్‌పై ఫిర్యాదు చేసింది. వారిద్దరి మధ్య గత మూడేళ్లుగా పరిచయం, ప్రేమ వ్యవహారం ఉందని తెలిపింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనపై శారీరక సంబంధం పెట్టుకున్నాడని, ఆ తర్వాత విభేదాలు రావడంతో మాట తప్పాడని బాధితురాలు ఆరోపించింది. అంతేకాకుండా తనపై దాడికి దిగి, తీవ్రంగా బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొనడంతో పోలీసులు 'భారతీయ న్యాయ సంహిత' (BNS) కింద కేసు నమోదు చేశారు.

పోలీసుల తీరుపై జోక్యం చేసుకున్న హైకోర్టు

ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ వారాల తరబడి పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో బాధితురాలు కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ సౌగత భట్టాచార్య ధర్మాసనం.. పోరెల్‌ను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసులను ఆదేశించింది. బాధితురాలికి సంబంధించిన వ్యక్తిగత దస్త్రాలు, సమాచారం దుర్వినియోగం కాకుండా ఉండేందుకు పోరెల్ వద్ద ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకోవాలని స్పష్టం చేసింది. ఈ కేసు దర్యాప్తు పురోగతిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

ఆరోపణలను ఖండించిన క్రికెటర్

అరెస్ట్‌కు ముందు ఈ ఆరోపణలపై అభిషేక్ పోరెల్ స్పందిస్తూ.. తనపై వచ్చిన ఆరోపణలన్నీ అబద్ధాలని కొట్టిపారేశాడు. దర్యాప్తునకు సహకరిస్తానని చెప్పాడు.



పోరెల్ కెరీర్ నేపథ్యం

ఎడమచేతి వాటం వికెట్ కీపర్ బ్యాటర్ అయిన అభిషేక్ పోరెల్ 2023 నుంచి ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ సీజన్లలో 4 ఇన్నింగ్స్‌లలో 108 పరుగులు చేశాడు. 2021-22 సీజన్‌లో బెంగాల్ తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన పోరెల్, ఇప్పటివరకు 32 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు, 23 లిస్ట్-ఎ మ్యాచ్‌లు ఆడాడు.

కాగా, అభిషేక్ పోరెల్ అరెస్ట్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం గానీ, బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (CAB) గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

## 'నన్ను, నా తల్లిదండ్రులను తీవ్రంగా దూషించాడు!'





### కుమార సంగక్కరతో జరిగిన పాత వివాదాన్ని గుర్తుచేసుకున్న ఇర్ఫాన్ పఠాన్

**బలగం టీవీ, హైదరాబాద్**

శ్రీలంక దిగ్గజ వికెట్ కీపర్ బ్యాటర్ కుమార సంగక్కరతో తనకు ఎదురైన ఒక చేదు అనుభవాన్ని, తీవ్రమైన మైదాన వాగ్వాదాన్ని టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ ఇటీవల వెల్లడించారు. 2005లో ఢిల్లీ వేదికగా భారత్-శ్రీలంక మధ్య జరిగిన టెస్టు మ్యాచ్‌లో సంగక్కర హద్దులు దాటి ప్రవర్తించాడని, తీవ్ర పదజాలంతో దూషించాడని పఠాన్ చెప్పుకొచ్చారు.

అసలు వివాదం ఇదీ..

ఢిల్లీ టెస్ట్ మ్యాచ్‌లో గౌతమ్ గంభీర్‌తో కలిసి ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఇర్ఫాన్ పఠాన్ 93 పరుగులతో రాణించారు. అయితే తొలి ఇన్నింగ్స్ అనంతరం భారత్ బౌలింగ్ చేసే సమయంలో అంపైర్లు బంతిని మార్చడం వివాదానికి దారితీసింది. ఆ నిర్ణయం భారత బౌలర్లకు అనుకూలించిందని శ్రీలంక ఆటగాళ్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా కుమార సంగక్కర తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు.

జియోస్టార్ షోలో పఠాన్ మాట్లాడుతూ— "నేను బ్యాటింగ్‌కు దిగి మురళీధరన్ బౌలింగ్‌లో రెండు భారీ సిక్సర్లు బాదాను. దీంతో లంక ప్రణాళికలు తలకిందులయ్యాయి. అప్పటికే బంతి మార్పుపై కోపంతో ఉన్న సంగక్కర.. వికెట్ల వెనుక నుంచి నన్ను స్లెడ్జింగ్ చేయడం ప్రారంభించాడు. 'మీరు ఛీటర్స్.. మీ అయ్యవ్వ మీకు నేర్పింది ఇదేనా?' అంటూ వ్యక్తిగత దాడికి దిగాడు. దాంతో నాకు తీవ్ర కోపం వచ్చి నేను కూడా అదే రీతిలో గట్టిగా బదులిచ్చాను. దాంతో ఆ గొడవ వ్యక్తిగత స్థాయికి వెళ్లింది" అని వివరించారు.

సారీ చెప్పుకొని స్నేహితులయ్యాం!

ఆ తర్వాత కాలంలో వీరిద్దరి మధ్య సంబంధాలు మెరుగుపడ్డాయి. ఐపీఎల్ అరంగేట్రం (2008) సీజన్‌లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ వేలంలో పఠాన్, సంగక్కర ఇద్దరూ ఒకే జట్టుకు ఎంపికయ్యారు.

"టోర్నీ ఆరంభంలో ఒకరోజు సంగక్కర తన కుటుంబంతో కలిసి భోజనం చేస్తున్న సమయంలో నేను ఆ రోజు ఏం చేయాలో తెలియక నేరుగా అతని దగ్గరకు వెళ్లి క్షమాపణలు చెప్పాను. అతడు కూడా వెంటనే తనకు సారీ చెప్పాడు. ఆ తర్వాత మేమిద్దరం మంచి స్నేహితులమయ్యాం. ఆటలో భావోద్వేగాలు అదుపు తప్పడం సహజమే కానీ, ఆ తర్వాత ఎంత పరిణతితో వ్యవహరించామన్నదే ముఖ్యం" అని ఇర్ఫాన్ పఠాన్ పేర్కొన్నారు.